APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

## ఇక ఊరూరా బ్యాంకింగ్ సేవలు..
### ప్రతి పల్లెకు 5 కి.మీ. పరిధిలో అందుబాటులోకి..

హైదరాబాద్: ప్రతి పల్లెకూ బ్యాంకు సేవలను అందుబాటులోకి తేవాలని కేంద్రం అన్ని రాష్ట్రాల బ్యాంకర్ల సమితు(ఎస్ఎల్బీసీ)లకు ఆదేశాలు జారీచేసింది. ఇంతవరకు ఈ సేవలు అందుబాటులోలేని గ్రామాలు, గిరిజన ప్రాంతాలకు వాటిని విస్తరించాలని స్పష్టంచేసింది. ఈ మేరకు ప్రతి పల్లెకు 5 కి.మీ. పరిధి లోనే ఒక బ్యాంకు లేదా బ్యాంకు సేవాకేంద్రం , ఏటీఎం అయినా తప్పనిసరిగా ఉండాలి. కొండ ప్రాంతాల్లోని ప్రతి 500 కుటుంబాలకు ఈ సేవలు అందుబాటులోకి తేవాలి. వీటిని ఏర్పాటుచేసే బాధ్యతలను రాష్ట్రాల బ్యాంకర్ల సమితులు చేపట్టాలి.

## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లారీ..
## 20 మంది దుర్మరణం



వివరాలు 2లో..

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | సోమవారం, 03 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 65 | పేజీలు 12 | వెల : 5/-

### తొలిసారి కైవసం..
# 47 ఏళ్ల నిరీక్షణకు తెర..
### 2025 వన్డే వరల్డ్ కప్ ముద్దాడిన టీమిండియా



నీలగిరివార్త: సెమీస్‌లో సూపర్ విక్టరీతో ఫైనల్‌లో అడుగుపెట్టిన భారత్.. ఫైనల్‌లోనూ మరుపురాని ప్రదర్శన చేసింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. ఓపెనర్ షెఫాలీ వర్మ (87బీ 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (58బీ 58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (45బీ 58 బంతుల్లో 8 ఫోర్లు) రాణించడంతో దక్షిణాఫ్రికాకు భారత్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం 299 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకు పరిమితం అయింది. కెప్టెన్ లారా వోల్వార్ట్ (101: 98 బంతుల్లో 11 ఫోర్లు, ఒక సిక్స్) ఒంటరి పోరాటం చేసింది. అనెరి డెర్క్‌సెన్ (35), తజ్మిన్ బ్రిట్స్ (23), సునె లూస్ (25) పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ 5, షెఫాలీ వర్మ 2, శ్రీ చరణి ఒక్కో వికెట్ తీశారు. ఫైనల్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసి రెండు కీలక వికెట్లు తీసిన షెఫాలీ వర్మకు ప్లేయర్ ఆఫ్ దిమ్యాచ్ అవార్డు వచ్చింది. ఇక టోర్నీలో అత్యధికంగా 22 వికెట్లు తీసిన దీప్తిశర్మకు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ వచ్చింది. భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాకు తొలి వికెట్‌కు 51 పరుగులు చేసింది. తజ్మిన్‌తో కలిసి కెప్టెన్ లారా మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అయితే 9.3 ఓవర్ల వద్ద పరుగు తీసే క్రమంలో అమన్‌జోత్ కౌర్ అద్భుతమైన త్రోతో తజ్మిన్ రనౌట్‌గా వెనుదిరిగింది. అనంతరం వచ్చిన అన్నెకె బోష్‌ను శ్రీ చరణి బోల్తా కొట్టించింది. 62 పరుగుల వద్ద ఎల్బీగా వికెట్ల ముందు దొరకబుచ్చుకుంది. దక్షిణాఫ్రికా స్వల్ప తేడాతో రెండు వికెట్లు కోల్పోవడంతో ఒత్తిడిలోకి వెళ్లింది. అయితే సునె లూస్‌తో జట్టు కట్టిన వోల్వార్ట్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. ఈ క్రమంలో 114 పరుగుల వద్ద షెఫాలీ బౌలింగ్‌లో సునె (25: 31 బంతుల్లో 4 ఫోర్లు) ఔటైయింది. అనంతరం మారిజానె కాప్ (4)ను సైతం షెఫాలీ వర్మ పెవిలియన్‌కు చేర్చింది. దీంతో ఆ జట్టు పీకల్లోతు కష్టాల్లోకి జారుకుంది. ఆ తర్వాత వచ్చిన సినాలో జఫ్తా (16) దీప్తి బౌలింగ్‌లో ఔటైంది. దీంతో ఆ జట్టు 148 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి తీవ్ర ఒత్తిడిలోకి జారుకుంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అన్నెరి (35: 37 ఒక ఫోర్, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడింది. లారా, అన్నెరి కలిసి ఆరో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలో 39.3 ఓవర్ల వద్ద దీప్తి బౌలింగ్‌లో అన్నెరి బౌల్డ్ అయింది. మరోవైపు ఒంటిరి పోరాటం చేస్తున్న కెప్టెన్ లారా 96 బంతుల్లో శతకం చేసింది. అనంతరం దీప్తి బౌలింగ్‌లో వోల్వార్ట్ భారీ షాట్ కొట్టగా తీవ్ర ఒత్తిడిలో అమన్‌జోత్ కౌర్ అద్భుతంగా క్యాచ్‌ను అందుకుంది. దీంతో దక్షిణాఫ్రికా ఓటమి ఖరారైంది. అనంతరం మరో 26 పరుగులు చేసి సౌతాఫ్రికా చివరి మూడు వికెట్లు కోల్పోయి 246 పరుగులకు ఆలౌటైంది.



# ఓటు వేయకపోతే ప్రశ్నించే హక్కు కోల్పోతారు

### జూబ్లీహిల్స్ ఓటర్లకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన

- హైదరాబాద్ నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసాం
- మేం దేశంతోనే కాదు ప్రపంచంతోనే పోటీ పడ్డాం
- వివిధ పథకాలతో పేద కుటుబాలకు అండగా నిలిచాం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

పదేళ్లలో పేదల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో పేద కుటుబాలకు అండగా నిలిచామని పేర్కొన్నారు. వ్యవసాయానికి, పరిశ్రమలకు 24 గంటల కరెంటు ఇచ్చామని చెప్పారు. ఎన్నో నీటి పారుదల ప్రాజెక్టులు చేపట్టామన్నారు. బెంగళూరు లాంటి నగరాల్లో ఏడేళ్లు పట్టే ఫ్లైఓవర్లను మేం అతి తక్కువ కాలంలోనే పూర్తి చేశామని చెప్పారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా షేక్‌పేటలోని సత్వ గేటెడ్ కమ్యూనిటీలోని అపార్ట్‌మెంట్ వాసులతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మీరు గూగుల్, చాట్ జీపీటీని ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అని అడిగితే కాళేశ్వరం అని చెబుతాయని అన్నారు. అలాంటి ప్రాజెక్టును చేపట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేవారు. వరల్డ్ లార్జెస్ట్ ఇన్నోవేషన్ క్యాంపస్ అని అడిగితే టీ హబ్ అని చూపిస్తుందన్నారు. మేం దేశంతోనే కాదు ప్రపంచంతోనే పోటీ పడ్డామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే దేశంలోనే అన్ని రాష్ట్రాలను అధిగమించి తలసరి ఆదాయం రూ.3.87 లక్షలకు చేరిందని తెలిపారు. మేం వచ్చిన తర్వాత కొత్తగా ఆరు లక్షల ఐటీ ఉద్యోగాలు తీసుకొచ్చామని పేర్కొన్నారు.

## హెచ్ఎండీఏ భూముల ఆక్రమణపై హైడ్రా చర్యలు



### మియాపూర్ ప్రాంతంలో నిర్మించిన అక్రమ కట్టడాల కూల్చివేత

### భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాల కూల్చివేత

### మియాపూర్, చందానగర్ ప్రాంతాల్లో ఆక్రమణలపై హైడ్రా చర్యలు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

హెచ్ఎండీఏకు చెందిన భూముల ఆక్రమణలపై హైడ్రా చర్యలు చేపట్టింది. మియాపూర్ సర్వేనెంబర్ 100లో భూమిని ఆక్రమించి నిర్మించిన కట్టడాల కూల్చివేత కార్యక్రమాన్ని హైడ్రా కొనసాగిస్తోంది. హెచ్ఎండీఏకు చెందిన భూముల ఆక్రమణలపై హైడ్రా చర్యలు చేపట్టింది. మియాపూర్ సర్వేనెంబర్ 100లో భూమిని ఆక్రమించి నిర్మించిన కట్టడాల కూల్చివేత

2లో..



## సీఎంఎస్-03 విజయవంతం
### నిర్ణీత కక్ష్యలోకి భారీ ఉపగ్రహం

నీలగిరివార్త: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నిర్వహించిన 'సీఎంఎస్-03' ప్రయోగం విజయవంతమైంది. 'ఎల్వీ ఎం3-ఎం5' వాహక నౌక ద్వారా ఈ సమాచార ఉపగ్రహాన్ని జియో సింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రవేశపెట్టారు. ఈ మేరకు ఇస్రో ఛైర్మన్ నారాయణన్ ప్రకటన చేశారు. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ఆదివారం సాయంత్రం 5.26 నిమిషాలకు ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ఉపగ్రహం బరువు 4,410 కిలోలు. భారత భూభాగం నుంచి స్వదేశీ రాకెట్ ద్వారా ఈ కక్ష్యలోకి ప్రయోగించిన శాటిలైట్లన్నింటిలోకీ ఇదే అత్యంత బరువైనది."సీఎంఎస్-03 ప్రయోగం విజయవంతం కావడం ఆనందంగా ఉంది. ఇందులో కీలకపాత్ర పోషించిన అందరికీ అభినందనలు. ఈ ప్రయోగంతో భారత్ మరో ఘనత సాధించింది. శాస్త్రవేత్తలు, సిబ్బంది కృషి వల్లే ఇదంతా సాధ్యమైంది. ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఇస్రో అడుగులు వేస్తోంది" అని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు.



### మహిళా కానిస్టేబుల్‌పై విద్యార్థినుల దాడి..
## షాద్‌నగర్‌లో ఉద్రిక్తత

2లో..



## రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది

### రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేపట్టి బీజేపీ శ్రేణుల ఆరోపణ

### దేశాన్ని అగ్ర భాగాన నిలిపిన బీజేపీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు

### కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,సంజయ్‌లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు గడిచినా అభివృద్ధిని మరచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని బీజేపీ శ్రేణులు ఆరోపించారు. దేశాన్ని అగ్ర భాగాన నిలిపిన బీజేపీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శమని పేర్కొన్నారు. ఆదివారం బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక పూసల చౌరస్తా వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేపట్టి ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రెండు సంవత్సరాలు గడిచినా ఇచ్చిన హామీలను అమలు పరచడంలో వైఫల్యం చెంది, అనతి కాలంలోనే ప్రజల మన్నలను కోల్పోయిందని ఎద్దేవా చేశారు. ఇలాంటి ముఖ్యమంత్రిని గతంలో

2లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం, మంత్రుల సమావేశంలో
# కీలక నిర్ణయాలు



### రేపటి నుంచి రేవంత్ ప్రచారం!

హైదరాబాద్, నీలగిరివార్త: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రతి వంద మంది ఓటర్ల బాధ్యతను ఒక్కో నేతకు అప్పగించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. వీరిపైన 7 లేదా 8 పోలింగ్ కేంద్రాలకొక రాష్ట్ర నాయకుడిని పర్యవేక్షకుడిగా నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎక్కడా ఏమరుపాటు వద్దని స్పష్టం చేశారని తెలిసింది. ఆదివారం ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు సీఎం నివాసంలో విందుతో పాటు అంతర్గత సమావేశం ఏర్పాటుచేశారు. ఎంపీ మల్లు రవి కూడా దీనికి హాజరయ్యారు. ఉప ఎన్నికపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు పార్టీ ప్రచారం ఎక్కడ, ఎలా ఉంది.. డివిజన్ల వారీగా నేతల పనితీరు.. తదితర అంశాలపై సీఎం ఆరాతీశారు. ఏయే డివిజన్లలో రాష్ట్ర నేతలు ఎవరు ప్రచారం చేస్తున్నారు.. రోజూ ఎన్ని ఇళ్లకు వెళుతున్నారనే అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ప్రతి రాష్ట్ర నాయకుడు 20 నుంచి 30 మంది అనుచరులతో కలసి ప్రతి ఇంటికి వెళ్లి ఓటు అడగాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని మంత్రులకు సీఎం సూచించినట్లు సమాచారం. గత ఏడాది కాలంలో ఒక్క జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే దాదాపు రూ.150 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు గణాంకాలతో సీఎం వారికి వివరించినట్లు తెలుస్తోంది. ఈ నియోజకవర్గంలో ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి చెందిన ఎమ్మెల్యే గోపీనాథ్ ఉన్నప్పటికీ ఎలాంటి వివక్ష చూపకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న సమాచారాన్ని అట్టడుగుస్థాయి ఓటర్లకు చెప్పాలని నిర్ణయించారని తెలుస్తోంది.

# హెచ్ఎండీఏ భూముల ఆక్రమణపై హైడ్రా చర్యలు

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమాన్ని హైడ్రా అదికారులు కొనసాగిస్తున్నారు. ప్రజావా ణిలో వచ్చిన ఫిర్యాదులను విచారించిన హైడ్రా హెచ్ఎండీఏ ఫెన్సింగ్ తొలగించి ఈ భూములను ఆక్రమించి నట్లుగా గుర్తించింది. సర్వే నెంబర్ ను మార్చి ఆక్రమిత భూముల్లో భారీగా భవనాలు, అపార్టమెంట్లను నిర్మించారని విచారణలో తేలింది.దీంతో భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాల కూల్చివేత చర్యలను హైడ్రా చేపట్టింది. మియాపూర్, చందానగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు, స్థలాలు, పార్కుల ఆక్రమణలపై హైడ్రా చర్యలు చేపట్టిందని హైడ్రా అధికారులు వెల్లడించారు.




# రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది

మొదటి పేజీ తరువాయి

ఎప్పుడు చూడలేదని ఆరోపించారు. మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై, అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని తక్షణమే ముఖ్యమంత్రి, మంత్రులు వారి మాటలను వెనక్కి తీసుకుని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కోట్లాది రూపాయలు వెచ్చించి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం అన్నారు. కేంద్రంలో ప్రధాని వద్దకు వెళ్లి నిధుల కోసం మోకరిల్లుతూ రాష్ట్రానికి వచ్చి బీజేపీని దూషించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాటిగా మారింది అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో రైతులు అకాల వర్షంతో నష్టపోతే పరామర్శించిన దాఖలాలు లేవని అన్నారు. రైతులను పట్టించుకున్న పాపాన పోనీ దౌర్భాగ్య ప్రభుత్వం అని దూషించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మండల ప్రభారీ కామని రాజేంద్రప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము తిరుపతి, జిల్లా కౌన్సిల్ మెంబర్ వెగోళం శ్రీనివాస్ సీనియర్ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కోట నాగేశ్వర్, ఉషన అన్వేష్, గుంటి కుమార్, సలిగంటి కొమురయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా 75 పీజీ సీట్లు

**హైదరాబాద్, నీలగిరివార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా 75 పీజీ సీట్లను కేటాయిస్తూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) నిర్ణయం తీసుకుంది. ఉస్మానియా వైద్య కళాశాలతోపాటు మరో ఆరు ప్రభుత్వ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో కొత్త సీట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉస్మానియా కాలేజీలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 4 సీట్లు మంజూరు చేసిన ఎన్ఎంసీ.. నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 8 సీట్లు, మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో నాలుగు పీజీ సీట్లను మంజూరు చేసింది. కొత్తగా ఏర్పాటైన సిద్దిపేట, సూర్యాపేట, నల్లగొండ, రామగుండం వైద్య కళాశాలల్లో పెద్ద ఎత్తున పీజీ సీట్లు కేటాయించడం విశేషం. పెరిగిన సీట్లకు ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు జరగనున్నాయి. 75 సీట్లు పెరగడంతో రాష్ట్రంలో స్పెషాలిటీ డాక్టర్ల సం ఖ్య పెరిగి మరింత నాణ్యమైన వైద్య సేవలు అందనున్నాయని ప్రభుత్వం భావి స్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 2,983 పీజీ వైద్య సీట్లు అందుబాటులో ఉన్నాయి. అందులో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,472 పీజీ సీట్లు ఉండగా వాటికి 75 సీట్లు అదనంగా కలవనున్నాయి.దీంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో



పీజీ సీట్ల సంఖ్య 1,547కు పెర గనుంది. వాటిలో 50% అఖిల భారత కోటా కింద పోగా మిగతా 50 శాతం అంటే 773 సీట్లు తెలంగాణ స్థానిక విద్యార్థులకే లభించనున్నాయి.

# దమ్ముంటే.. సన్నబియ్యం ఆపి చూడండి



**హైదరాబాద్, నీలగిరివార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాజపాను విమర్శించి మజ్లిస్ ఓట్లు పొందాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వెయ్యకపోతే సన్నబియ్యం రద్దవుతాయని ప్రజలను సీఎం బెదిరిస్తున్నారని విమర్శించారు. సీఎం హెూ దాలో ఉన్న వ్యక్తి బెదిరింపు రాజకీయాలు చేయ డం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకాన్ని కేంద్రం అమలు చేస్తోందని, రాష్ట్రం వాటా కిలోకు కేవలం రూ.15 మాత్రమేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఒకే ఒక్క పథకం 'ఉచిత బస్సు' మాత్రమేనని చెప్పారు. "సన్న బియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. సీఎంకు దమ్ముంటే బియ్యం పథకం ఆపిచూడండి. బియ్యంపై కేజీకి కేంద్రం రూ.42 ఇస్తోంది. రాష్ట్రం వాటా రూ.15 మాత్రమే. సన్న బియ్యం పథకం ఎవరిదో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి. దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పథకం అమలు చేస్తున్నాం. సీఎం వ్యాఖ్యలపై భాజపా తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ఓటు వెయ్యకపోతే పథకం ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళికి వ్యతిరేకం" అని కిషన్‌రెడ్డి అన్నారు.

# మహిళా కానిస్టేబుల్‌పై విద్యార్థినుల దాడి.. షాద్‌నగర్‌లో ఉద్రిక్తత

**హైదరాబాద్, నీలగిరివార్త:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు మెరుపు ధర్నాకు దిగారు. ప్రిన్సిపల్ అక్రమాలు, వేధింపులపై గళమెత్తి పట్టణంలోని చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. వారిని అదుపులోకి తీసుకుని ఆందోళన విరమింపజేసేందుకు పోలీసులు యత్నించారు. ఈ క్రమంలో విద్యార్థినులతో ఓ మహిళా కానిస్టేబుల్ వాగ్వాదానికి దిగారు. అదే సమయంలో ఓ విద్యార్థినిపై ఆమె చేయి చేసుకోవడంతో మిగతా విద్యార్థినులు ఆగ్రహానికి గురై మహిళా కానిస్టేబుల్‌పై తిరగబడ్డారు. ఆమెపై దాడి చేశారు. న్యాయం చేయాలని వచ్చిన తమనే కొడతారా? అని విద్యార్థినులు నిలదీశారు. ఈ ఘటనతో అక్కడున్న వారంతా నిశ్చేష్టులయ్యారు. జిల్లా కలెక్టర్ వచ్చి సమస్యను పరిష్కరించేవరకు ఆందోళన విరమించేది లేదని విద్యార్థినులు తేల్చిచెప్పారు. కొంతమంది విద్యార్థినులను పోలీసుల బలవంతంగా వాహనంలో ఎక్కించుకుని అక్కడి నుంచి తీసుకెళ్లారు.






# విత్తన చట్టం డ్రాఫ్ట్ కమిటీ సభ్యులతో మంత్రి తుమ్మల సమావేశం



**హైదరాబాద్, నీలగిరివార్త:** వ్యవసాయంలో విత్తనం అనేది ప్రాథమిక అవసరమని, నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రావడంతో రైతులు అనేక నష్టాలు చవిచూస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు. విత్తన చట్టం 1966, విత్తన నియంత్రణ ఉత్తర్వు 1983 అమలులో పలు లోపాలు ఉండటంతో విత్తన సంస్థలు చట్టంలోని బలహీనతను దుర్వినియోగం చేస్తున్నాయని, దానిని అధిగమించేందుకు వీలుగా డ్రాఫ్ట్ కమిటీ వేసినట్లు తెలిపారు. ఆదివారం సచివాలయం లో విత్తన ముసాయిదా చట్టం డ్రాఫ్ట్‌కమిటీ సభ్యులతో సమావేశమై య్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ముసా యిదా విత్తన ఉత్పత్తికి సంబంధించి తయారు చేయడం జరిగిందని, విత్తన రైతుల హక్కులు, సంక్షేమం కాపాడడం, రైతు-కంపెనీ ఒప్పందాల్లో న్యాయం, నాసిరకం విత్తనాలతో నష్టం కలిగిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా చట్టం, పారదర్శకత, నియంత్రణల ను బలోపేతం చేయడం, సాంప్రదాయ విత్తనాల పరిరక్షణ, నిల్వ ప్రోత్సాహం వంటి అంశాలను చేర్చినట్లు తెలిపారు. మొత్తం 8 ఆద్యాయాలు, 32 సెక్షన్లు పొందుపరిచినట్లు వెల్లడించారు. విత్తనోత్పత్తికి సంబంధించి ఒక సంస్థాగత వ్యవస్థ ఏర్పాటు చేయడం, విత్తన ఉత్పత్తి నియంత్రణ, పర్యవేక్షణ వివాదపరి ష్కారాలు పొందుపరిచినట్లు తెలిపారు. విత్తన రైతుల సంక్షేమం కోసం విత్తన రైతులకు క్రెడి ట్ పెంచి ఇవ్వడం, విత్తనోత్పత్తిపై సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు రూపొందించామన్నారు. సీడ్ కో ఆపరేటివ్ లు ,కమ్యూటి సీడ్ బ్యాం కులకు ఆర్థిక సహాయం లాంటి విషయాలు కూడా పొందుపరచడం జరిగిందన్నారు. విత్తన ఉత్పత్తి నియంత్రణ కోసం రాష్ట్ర లైసెన్స్ ఉన్న సంస్థలకే అనుమతి, రైతు, ఆర్గనైజర్, కంపెనీ మధ్య త్రి పక్ష ఒప్పందం, కంపెనీలు విత్తన ప్రోగ్రాం సమర్పించడం తప్పనిసరి చేయడం చెల్లింపులో 2/3 భాగం సరఫరా కాలంలో మిగతా భాగం జీఐవో తర్వాత 30 రోజుల్లో చెల్లించే విధంగా రిజిస్ట్రేషన్ కు నిర్దిష్ట కాల పరిమితి విధించడం లాంటివి ఉన్నాయన్నారు. ప్రస్తుతం చట్టంలో ఉన్న అన్నీ నిబంధనలను, విత్తన కంపెనీల నియంత్రణలో ఉన్న సాధ్య సాధ్యలను పూర్తిస్థాయిలో పరిశీలించి వాటిని అమలు చేయడం ప్రస్తుత కర్తవ్యం అన్నారు. కేవలం విత్తనోత్పత్తికే పరిమితం కాకుండా విత్తనం కొన్న ప్రతీరైతుకు, పంట నష్టపోయిన సందర్భములో న్యాయం జరిగే విధంగా చూడడం మన తక్షణ భాద్యతని తెలిపారు. ప్రస్తుత చట్ట పరిధిలో ఉన్న అన్నీ అవకాశాలు పరిశీలించాల్సిందిగా సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దేశంలో మొట్ట మొదటి సారి ప్రత్తి విత్తన చట్టం తీసుకువచ్చి రూ 1800 గా ఉన్న బీటీ పత్తి ప్యాకెట్ ధర రూ 650 కు తీసుకువచ్చామని తర్వాత దేశవ్యాప్తంగా పత్తి ప్యాకెట్ ధర నియంత్రణ ఆరంభమైందన్నారు. ప్రస్తుత చట్టం ముసాయిదా కూడా అవసరమైతే కేంద్రానికి పంపిస్తామని తెలిపా రు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో తీసుకొచ్చే చట్టం, అమలులో ఉన్న చట్టాలకు అనుబంధంగా మాత్రమే తీసుకువ స్తున్నమని, ప్రస్తుత చట్టం లేని అంశాలను మరియు పరిహారం చెల్లింపు వంటి వాటిపై దృష్టి సారించాలని, న్యాయ సమీక్షను నిలబడే విధంగా పటిష్టంగా రూపొందించాలని కోరా రు.ఈ సందర్భంగా డ్రాఫ్ట్ కమిటీ సభ్యులు వివరిస్తూ ప్రస్తుత విత్తన చట్టాల వివరాలు, వాటిలో ఉన్న లోపాలు, తద్వారా రైతులు ఏ విధంగా నష్టపోతున్నారు అని వివరించడం జరిగింది.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లారీ.. 20 మంది దుర్మరణం







చేవెళ్ల గ్రామీణం: రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటనోటుచేసుకుంది. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయడ్డారు. మృతుల్లో ఆర్టీసీ బస్సు, లారీ డ్రైవర్లతో పాటు పలువురు మహిళలు, పది నెలల చిన్నారి, తల్లి ఉన్నారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీస్తున్నారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

### బస్సులో 70 మంది ప్రయాణికులు!

ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వీరిలో ఎక్కువగా విద్యార్థులు, ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.

### 15 మంది ప్రయాణికులను రక్షించిన పోలీసులు

ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

# ఘనంగా శ్రమశక్తి అవార్డుగ్రహీత డా. నర్రా బిక్షపతి పుట్టినరోజు వేడుకలు



**పారిశ్రామికప్రాంత కార్మిక సమస్యల్ని తీర్చే నేతగా ప్రత్యేకమైన గుర్తింపు**

**అనేకమంది ముఖ్యమంత్రులవద్ద అనుచరునిగా పేరొందిన అనుభవం**

**రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడి గా నియామకం**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు ఎన్టీ రామారావు,నారాచంద్రబాబు, వై ఎస్ రాజశేఖర్ రెడ్డి లతోపాటు వైఎస్ఆర్ జగన్ పార్టీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ల తో,సత్సంబంధాలు కలిగి ఉండి, పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతాల కార్మిక సమస్యలను తీరుస్తూ, కార్మికులలో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ పటేల్ నర్రా బిక్షపతి కి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలుపుతున్న పారిశ్రామిక ప్రాంత ప్రజలు. అనతి కాలంలోనే కార్మిక శ్రమ శక్తి అవార్డు పొంది రాష్ట్రంలోనే ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న పటేల్ నర్రా బిక్షపతి కి పారిశ్రామిక ప్రాంత ప్రజలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ,పటాన్ చెరువు ప్రాంతంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, బ్యానర్లతో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. పారిశ్రామిక ప్రాంతాలలోని పేరు మోసిన పరిశ్రమలలో కార్మిక సంఘ యూనియన్ అధ్యక్షుడిగా కొనసాగుతూ లేబర్ ఆక్ట్ ప్రకారం కార్మికుల కనీస వేతన చట్టాలను అమలు చేయిస్తూ కార్మిక వర్గాలలో మంచి గుర్తింపు ఉన్న నాయకుడిగా ప్రాంత ప్రజల తలలో నాలుకగా మెసిలే పటేల్ నర్రా బిక్షపతి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం లో కార్మికులను సమాయత్తం చేసి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో తన వంతు కృషిచేసిన కార్మిక నాయకుడు.పటాన్ చెరువులో బలమైన బీసీ సామాజిక వర్గమైన మున్నూరు కాపులు తమ కుల నాయకుడిగా మున్నూరు కాపులు చెప్పుకుంటుండడం గమనార్హం.ఇది అంతా నాణానికి ఒకవైపు కాగా రెండో వైపుగా ఆధ్యాత్మిక చింతనతో ఎప్పుడు ప్రాతఃకాల సమయంలో లేచి పటాన్ చెరువు పురవీధులు, కలియ తిరుగుతూ కలిసిన ప్రతి ఒక్కరిని బంధువులుగా భావించి అందరినీ వరసలు పెట్టి పలకరించే డాక్టర్ నర్రా బిక్షపతి స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాలకు వెళ్లి పూజలు చేయడం డాక్టర్ నర్రా బిక్షపతి పటాన్ చెరువు నియోజకవర్గంలో ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న, సామాజిక సేవకుడు, ప్రతి శనివారం అనాధ వృద్ధులను, పటాన్ చెరువు లోని దవాఖానాలలో ఉన్న రోగులను కలుస్తూ వారికి రుచికరమైన భోజన, అల్పాహార అను అందిస్తూ, ప్రభుత్వ దవాఖానాలో రోగులకు కుర్చీలను, స్ట్రచర్స్ ను అందించి అన్నదాత గా పిలువబడుతున్న పాటి గ్రామ నివాసి,మాజీ ఎంపీపీ కొత్త కాపు రమా సంజీవరెడ్డి తో మంచి సత్సంబంధాలు కలిగి ఉండి ఇద్దరు కలిసి ఊహించని రీతిలో పటాన్ చెరువు శాంతినగర్, శ్రీనగర్ కాలనీలలో స్వామి అయ్యప్ప దేవాలయాన్ని నిర్మించి వేలమంది అయ్యప్ప స్వాములకు పవిత్ర అయ్యప్పల పడి పూజలు చేసుకోవడానికి వీలుగా దేవాలయాన్ని ఏర్పాటు చేసి, పటాన్ చెరువు ప్రాంతంలో తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకొని,





గురుస్వాములుగా డాక్టర్ పటేల్ నర్రా బిక్షపతిని, కొత్త కాపు రమా సంజీవరెడ్డి లను అయ్యప్ప స్వాములు, జంట గురుస్వాములుగా భక్తులు భావించటం ఒక ప్రత్యేకత. గొప్ప విషయంగా చెప్పుకోవచ శ్రమ శక్తి అవార్డు గ్రహీత పటేల్ నర్రా బిక్షపతి కి ఉన్న మరొక మరొక ప్రత్యేకం అన్ని రాజకీయ పక్షాల నాయకులతో, పార్టీలతో సంబంధం లేకుండా,అందరితో కలగలుపుగా ఉంటూ ప్రజల సమస్య లపై, కార్మికుల సమస్యల పై గ్రూప్ చర్చలు పెడుతూ సమస్యల పరిష్కార దిశంగా సాగుతుండడం బిక్షపతి కి ప్రత్యేకమైన కృషి సల్పుతుండటం విశేషం.అంతేకాకుండా క్రీడలను ప్రోత్స



హిస్తూ, క్రీడాకారుల ఆదరిస్తూ, క్రీడల అభిమానిగా క్రీడాకారులకు ప్రోత్సాహ కాల్ని అందిస్తూ క్రీడాకారుల అభిమానాన్ని పొందిన కార్మిక నాయకుడు నర్రా బిక్షపతి. మహిళలతో తారతమ్య భేదాలు లేకుండా,అక్కా చెల్లెళ్లుగా భావిస్తూ అందరినీ అభిమానంగా పలకరిస్తూ ప్రతి బతుకమ్మ పండుగను ఎంతో గొప్పగా నిర్వహిస్తుండడం కార్మిక శ్రమ శక్తి అవార్డు గ్రహీత పటేల్ డాక్టర్ నర్ర బిక్షపతి కి ప్రత్యేకమైన గుర్తింపుగాప్రజలు చెప్పుకొ ంటుండటం విశేషం.

# బీఆర్ఎస్ కార్యాలయం పై కాంగ్రెస్ శ్రేణుల ప్రతీకారం

## భద్రాద్రి జిల్లా మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

భద్రాద్రి జిల్లా మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. రాజకీయ కక్షలు భగ్గుమన్నాయి.బీఆర్ఎస్ కార్యాలయం ఆవరణలో ఫ్లెక్సిలు చింపేవేయటంతో రాజకీయ ఘర్షణలకు దారితీసింది ప్రభుత్వ స్థలంలో బీఆర్ఎస్ కార్యాలయం నిర్మించారని కాంగ్రెస్ ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేగ కాంతారావు కాంగ్రెస్ కార్యాలయాన్ని ఆక్రమించారనేఆగ్రహంతో,తాజాగా కాంగ్రెస్ శ్రేణులు ప్రతీకారం తీర్చుకున్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలోకి కాంగ్రెస్ నాయకులు దూసుకెళ్లి ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి, పెట్రోల్ పోసి తగులబెట్టారు. ఈ దాడిలో స్వల్ప ఘర్షణ చోటుచేసుకుని పలువురికి గాయాలయ్యాయి.



# జగ్గారెడ్డి విజ్ఞప్తికి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి 10 కోట్లు మంజూరు

సంగారెడ్డి, నవంబర్ 2 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):

సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జిఓ విడుదల చేసింది. ఈ నిధులతో స్టేడియంలో ఆధునిక క్రీడా సదుపాయాలు, ఇండోర్ కోర్టులు, వాకింగ్ ట్రాక్, లైటింగ్, అథ్లెటిక్స్ ట్రాక్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విజ్ఞప్తికి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఈ నిధులు మంజూరు చేయడంపై తెలంగాణ మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “సంగారెడ్డి యువతకు క్రీడా అవకాశాలు పెరగటానికి ఇది పెద్ద ప్రోత్సాహం అవుతుంది” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జూలకంటి ఆంజనేయులు, కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఐఐటీ హైదరాబాద్‌లో ‘ప్రేరణ’ కార్యక్రమం

## ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, నవంబర్ 2 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):

గ్రామీణ ప్రాంత విద్యార్థుల అభివృద్ధి, ప్రేరణ కోసం ఐఐటీ హైదరాబాద్ %-% రూరల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రేరణ పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎస్పీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు దిశగా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి కృషి చేయాలని సూచించారు. విజయం ఎవరికీ ఉచితంగా రాదు, కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు” అని అన్నారు. సమాజంలో స్త్రీ–పురుష సమానత్వం పెరుగుతోందని, మహిళలు ప్రతి రంగంలో ముందంజలో ఉన్నారని ఎస్పీ పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని, జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అలాగే పోక్సో కేసులు, అత్యాచార ఘటనల్లో బాధితులకు సహాయం అందించేందుకు “భరోసా సెంటర్” ద్వారా అన్ని సేవలు ఒకేచోట అందిస్తున్నామని చెప్పారు. సైబర్ మోసాలపై అవగాహన అవసరమని, ఆన్‌లైన్ గేమ్స్ మరియు తప్పుడు లింకుల ద్వారా చిన్న పిల్లలను టార్గెట్ చేసే నేరగాళ్లపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ వారియర్స్ సూచించారు. షీ టీమ్ మరియు భరోసా సిబ్బంది మాట్లాడుతూ, మహిళలు మరియు బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్భయంగా తమకు సమాచారం ఇవ్వాలని, తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. హిమబిందు ఎమ్.ఏ.ఈ. విభాగం, డా. శుహిత ఎల్.ఏ. విభాగం, డా. అర్విoద్ సి.ఎస్.ఈ. విభాగం, డా. ప్రేమ్‌పాల్, డా.మయుఖ్ పహారి ఫిజిక్స్ విభాగం, సతీష్ రూరల్ డెవలప్మెంట్ సెంటర్ అసోసియేట్ ప్రొఫెసర్, కంది మండల విద్యాధికారి, ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ రెడ్డి, క్రాంతి, షీ టీమ్ ఎస్ఐ, భరోసా, సైబర్ వారియర్స్ సిబ్బంది, వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 02:

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలోనీ శ్రీ రాజరాజేశ్వర గార్డెన్స్ లో ఎల్కతుర్తి సొసైటీ బ్యాంక్ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ తమ్ముని పుత్రుడు శ్రీపతి వరుణ్ గౌడ్ మరియు సౌమ్య వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది పెళ్లి వేడుకకు పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు బంధువులు స్నేహితులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి వివాహ వేడుకకు విచ్చేసి కొత్త దంపతులకు ఆశీర్వచనాలు తెలిపారు అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శనిగరపు వెంకటేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ మాజీ మండల అధ్యక్షుడు హింగే శ్రీకాంత్ సిద్దిపేట జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మండ సుమన్ గౌడ్ పెంచికల్ పేట్ బావుపేట గోపాల్‌పూర్ జగన్నాథపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మరియు నాయకులు ముప్పు శ్రీనివాస్ బత్తిని రవీందర్ గౌడ్ తాళ్ల తిరుపతి గౌడ్ ముష్క శ్రీనివాస్ తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు

వధూవరుల కుటుంబ సభ్యులు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు వివాహ వేడుక సందడిగా సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించబడింది



# ఆర్థిక సాయం అందజేత

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి ఇటీవల ఎదురైన మొంథా తుఫాన్ నేపథ్యం లో ప్రభుత్వం ఏర్పాటు పునరావాస కేంద్రం లో ఉన్న భాదిత కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయం అందించినట్లు కూటమి నాయకులు తెలిపారు. అన్నదేవరపేట గ్రామం లో భాదితులకు వీటిని అందించారు.ప్రక్కిలంక లో 21 కుటుంబాలకు రు 44000/- నుఅన్నదేవరపేట లో 10 కుటుంబాలకు రు 20000/- ను మొత్తం 31 కుటుంబాలకు 64000/- రూపాయలను కూటమి నాయకుల ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లక్ష్మి లావణ్య కూటమి నాయకులు కూచిపూడి గణపతి, కోటారు వెంకట్రావు, వెలుగుబంటి బాలకృష్ణ, చెవురి రాము కూటమి నాయకులు పాల్గొన్నారు



# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి : బంగారు కృష్ణ

సంగారెడ్డి, నవంబర్ 2 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని జన జాగృతి సేన అధ్యక్షుడు బంగారు కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ ఇతర ఉద్యోగానికి లేని విధంగా రాత పరీక్ష ద్వారా నియమించబడిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై ప్రభుత్వం నాలుగేళ్ల ప్రొబేషన్ పీరియడ్ నిబంధన విధించింది. ఇప్పుడు ఏడేళ్లు పూర్తైనా వారికి క్రమబద్ధీకరణ ఇవ్వకపోవడం అన్యాయం” అని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతల సాయి కుమార్, బంగారు భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతకు బిక్ష కాదు న్యాయం కావాలి

ఎకరానికి 50 వేలు ఇవ్వకపోతే రైతు కోపం తట్టుకోలేరు

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 02

తుఫాన్ ధాటికి పంటలు మునిగిపోతే రైతు జీవితం మట్టిలో కలుస్తుంది అలాంటి సమయంలో ప్రభుత్వం చూపాల్సింది దీర్ఘ దృష్టి కానీ ఇస్తున్నది బిక్షం అన్నట్టు ప్రకటించింది అని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఎల్కతుర్తి మండలంలో తుఫాన్ వల్ల కలిగిన నష్టాన్ని పరిశీలించిన భాస్కర్ పంట పొలాల్లో రైతుల కన్నీరు ప్రత్యక్షంగా చూశారు పొలాటి సంపత్ రావు 10 ఎకరాలు రాజేశ్వరరావు 5 ఎకరాల వరి పంట వర్షానికి కొట్టుకుపోయిందని తెలిపారు అనంతరం భాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ ఎకరానికి 10 వేలు ఏమిటి రైతుని అవమానించేల ఉంది అని గడ్డిపోచ కూడా దొరకని స్థితి అని ఎకరానికి కచ్చితంగా 50 వేలు ఇవ్వాలి తడిసిన మొలకెత్తిన వడ్లను కూడా మద్దతు ధరకు కొనాలి పంట బీమా తక్షణం అమలు చేయాలి రైతుకు నిజమైన రక్షణ ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు పీఠాల మీద రైతు ప్రభుత్వ పొలాల్లో రైతు ప్రాణం పోతుంది మాటలకే పరిమితం అయితే ప్రజల తీర్పు తప్పదు అని ప్రభుత్వంపై భాస్కర్ మండి పడ్డారు రైతుల కోసం పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఇరువాల సాంబయ్య బుగ్గ బాబు చల్లూరి వేణు సారయ్య మొండయ్య తదితరులు పాల్గొన్నారు




# యువత తమలోని శక్తిని తెలుసుకుంటే ప్రపంచాన్నే మార్చగలరు

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ సర్కిల్లోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి"ని పురస్కరించుకొని నిర్వహించిన "3కె రన్" లో భారీ సంఖ్యలో పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, యువకులు పాల్గొనగా ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత తమలోని శక్తిని తెలుసుకొని సమాజ హితం కోసం పని చేసినట్లయితే ప్రపంచాన్నే మార్చవచ్చని అన్నారు. యువత డ్రగ్స్, మద్యం వంటి దుర్వాసనలకు అలవాటు కాకుండా ఉజ్వల భవిష్యత్తుకై ఆలోచించి అందుకు తగ్గ ప్రణాళికలతో సాగినట్లయితే బంగారు భవిష్యత్తు ఉంటుందని, పిల్లల నడవడికపై తల్లిదండ్రులు ఒక కన్నేసి ఉంచాలన్నారు. అనంతరం "3కె రన్" లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు, యువకులకు ప్రశంసా పత్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీద అందజేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సీఐ మల్లేశం, సాయి సిద్ధార్థ హాస్పిటల్ ఎండి. కిరణ్ గ్రంధి, ప్రముఖ వ్యాపారవేత్త మోహన్ రావు, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్, సభ్యులు శ్రీకాంత్, మధుబాబు, తిమ్మయ్య, నవీన్, విజయ్, సత్యనారాయణ, శ్రీనివాస్, సందీప్, అల్లావుద్దీన్, సంతోష్ బాబు, ఆనంద్, రమ్మీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ ఎట్రాసిటీ కేసు నమోదు

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి పోలీస్ స్టేషన్ లో ఎస్సి ఎట్రాసిటీ కేసు ఒకటి నమోదు అయింది. తాళ్లపూడి ఎస్సై టి రామ కృష్ణ అందించిన వివరాల ప్రకారం తాళ్లపూడి గ్రామానికి చెందిన గూడా విజయ రాజు కు అన్నదేవరపేట రెవెన్యూ పరిధి లో 1.59..సెంట్లు సర్వే నెంబర్ 171/1ఏ. భూమి కలదు. దీని లో జామాయిల్ మొక్కలు వేశారు. తన అధీనంలో ఉన్న మరో నాలుగు ఏకరాల్లో జామయిల్ పంట తనకు తెలియకుండా షణ్ముఖమ్ వెంకటేశ్వ రావు, షణ్ముఖమ్ ఆనంద్, వెలుగు బంటి రామకృష్ణ అను వారులు సుమారు రెండున్నర లక్షల విలువగల జామాయిల్ చెట్లను నరికి పట్టుకు పోయారని, వీటిని నరికెందుకు మరో సారి అక్కడకు వచ్చిన వెంకటేస్వ్రరావు ఆనంద్, రామకృష్ణలను అడ్డుకోగా, కులం పేరుతో దూషించి, చంపుతానని బెదిరించినట్లు గూడ విజయ రాజు పిర్యాదు లో పేర్కొన్నారు. గతం లో రెండు సంవత్సరాల క్రితం ఇదే విధం కలప దొంగలించుకు పోయారని, కులం పేరుతో దూషించిన ఆ కేసు విచారణ లో వుండగానే రెండవ సారి కలప దొంగలించటమే కాక దౌర్జన్యం చేసారని దీనిపై ఎస్సి ఎట్రాసిటీ కేసు నమోదు చేశామని తెలిపారు.

# పెద్దల పాలిట "రక్షకులు"గా..




పేదల పాలిట "భక్షకులు"గా ..
హైడ్రా అధికారులు వ్యవహరిస్తున్నారు
... బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కుతుబుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామం సర్వే నంబర్ 307 లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన కుటుంబ సభ్యుల పేరు మీద ఆక్రమించిన 11 ఎకరాల ప్రభుత్వ భూమిని సందర్శించారు. ఈ సందర్భంగా అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో పేదలకు, పెద్దలకు మధ్య హైడ్రా అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ... పేదల ఒక న్యాయంపెద్దలకు ఒక న్యాయమా? హైడ్రా తీరు సిగ్గుచేటు అని అన్నారు. ప్రభుత్వ భూములను ఖబ్జా చేసిన భాడా బాబులను రక్షిస్తున్న హైడ్రా పేదల ఇళ్లపై మాత్రం ప్రతాపం చూపడం సిగ్గుచేటన్నారు. 307 సర్వే నంబర్ లో పేదలకు చెందిన 270 ఇళ్లను కూల్చిన హైడ్రా అధికారులు అరికెపూడి గాంధీ 11 ఎకరాల స్థలానికి వేసిన బారికేడ్లను కూల్చిన వెంటనే తిరిగి మళ్లీ నిర్మిస్తే మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఒకనీతి పెద్దలకు ఒక నీతి అన్నట్లుగా ఉందన్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వ భూముల్లోని పేదలను బయటకు వెళ్లగొట్టి పెద్దలకు కట్టబెడుతున్నారు. పెద్దల పాలిట రక్షకులుగా... పేదల పాలిట భక్షకులుగా ... హైడ్రా అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ లో చేరిన అరికెపూడి గాంధీ కుటుంబానికి 1100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను పార్టీ మారినందుకు నజరానాగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే గాంధీ కుటుంబానికి చెందిన 11 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పేదల వ్యతిరేక నిర్ణయాలను గమనించాలని, ప్రభుత్వ భూములను పెద్దలకు దోచి పెడుతున్న విధానాలను ఎండగట్టి ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎంఎల్ఏ గాంధీ ఆక్రమించిన 11 ఎకరాల భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధు సూదన చారి, పార్టీ రాష్ట్ర నాయకులు మాజీమంత్రులు, శాసన సభ్యులు జగదీశ్రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , పల్లా రాజేశ్వర్ రెడ్డి మాధవరం కృష్ణారావు, సునీత లక్ష్మారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు , సీనియర్ నాయకులు పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తో పాటు కూకట్పల్లి నియోజకవర్గం, శేరిలింగంపల్లి నియోజకవర్గం, కుతుబుల్లాపూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ కే ప్రజల మద్దతు

ఈ రెండు పార్టీల పట్ల
జూబ్లీహిల్స్ ప్రజలు అప్రమత్తంగా
ఉండాలి ఎమ్మెల్యే నాగరాజు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా నేడు వెంగళరావు నగర్ 99వ డివిజన్ పరిధిలోని 211, 212, 213, 214, 215, 216 బూతుల పరిధిలో స్థానిక ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తొలుత బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించి "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి వర్గానికి న్యాయం చేస్తూ, గృహలక్ష్మి, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి వెళ్తున్న ఎమ్మెల్యే నాగరాజుని ప్రజలు సాధారణంగా ఆహ్వానించి శాలువాతో సత్కరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రధానంగా కాలనీలో నీటి, విద్యుత్ వైర్ల సమస్యలు ఉన్నాయి అని నా దృష్టికి వచ్చిందని అభ్యర్థి గెలిచిన వెంటనే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలియజేస్తూ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆత్మవిశ్వాసం కాంగ్రెస్ పక్షాన స్పష్టంగా కనిపిస్తోంది. గత ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్ తెర వెనుక పనిచేసింది. ఈ సారి కూడా బీజేపీకి లాభం చేకూర్చేందుకు ఇరు పార్టీలు కలిసి కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ ప్రజలు ఈసారి ఆ మాయమాటలకు లోబడరు.
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ కే ప్రజల మద్దతు బీజేపీని గెలిపించేందుకు తహతహలాడుతున్న బీఆర్ఎస్ గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు పనిచేసిన బీఆర్ఎస్ ఓటమి తప్పదని తెలిసే కాంగ్రెస్ పై ఇరు పార్టీల తప్పుడు ప్రచారం. ఈ రెండు పార్టీల పట్ల జూబ్లీహిల్స్ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ నవంబర్ 11వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలను కోరిన చేసిన ఎమ్మెల్యే నాగరాజు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇన్చార్జులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు...

# ఎస్సీ విద్యార్థులు ఫ్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం ను వినియోగించుకోవాలి

రంగారెడ్డి జిల్లా నీలగిరి వార్త :

తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం ప్రారంభించబడిందని ఈ పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం అందించబడుతుందని రంగారెడ్డి జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ డిప్యూటి డైరెక్టర్ జే రామారావు తెలిపారు.

**అర్హత ప్రమాణాలు:**

5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల
తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2,00,000 లోపు ఉండాలని
విద్యార్థికి కనీసం 75% హాజరు ఉండాలని విద్యార్థి ఎస్సీ వర్గానికి చెందిన వారై ఉండాలన్నారు.

**లభించే ప్రయోజనం:**

అర్హులైన విద్యార్థులకు రూ. 3,000 స్కాలర్‌షిప్‌గా అందజేయబడుతుంది.

**అవసరమైన పత్రాలు:**

1. ఆధార్ కార్డు
2. కుల ధృవీకరణ పత్రం
3. ఆదాయ ధృవీకరణ పత్రం

**ఆన్‌లైన్‌లో దరఖాస్తు విధానం:**

పై క్లిక్ చేసి, వివరాలు నమోదు చేయండి.
అవసరమైన పత్రాలు అప్‌లోడ్ చేసి దరఖాస్తు సమర్పించండి.
తల్లిదండ్రులు తమ పిల్లలు ఈ ప్రభుత్వ పథకానికి తప్పనిసరిగా దరఖాస్తు చేయాలని కోరుకుంటున్నామనిమన పిల్లల భవిష్యత్తు కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# శ్రీ లక్ష్మీ అమ్మావారికి తులసి దళార్చన, కార్తీక ఆకాశ దీపహారతి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం రోజున స్థానిక ద్వారకపేట శ్రీ ద్వారకా శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర ఆలయంలో కార్తీక శుద్ధ క్షీరాబ్ది ద్వాదశి పర్వదినం పురస్కరించుకుని మహిళలు భక్తులచే కార్తీక ఆకాశ దీప హారతి ద్వజస్తంభం వద్ద ఆరుట్ల వెంకటాచార్య, శ్రీధరాచార్య వేద మంత్రాలా మధ్య ఆకాశ దీపం వెలిగించి ప్రారంభించారు, అనంతరం శ్రీ విశ్వక్షేన ఆరాధన సామూహిక శ్రీ లక్ష్మి సహస్రనామావళి పఠనముతో శ్రీ లక్ష్మి దేవికి ప్రత్యేక తులసి ధళార్చ పూజా కార్యక్రమం శత చతుర్వింశ పారాయణము ఆలయ అర్చక స్వామి ఆరుట్ల వెంకటాచార్య, శ్రీధరాచార్య,పురోషోతమాచార్య, మరింగంటి గిరి, సుదర్శన్ శర్మ, కొ%శీ%డపాక శ్రీనివాసా చార్యులు, దాస్యం. రంగనాధ స్వామి అర్చక బృందం ఘనంగా మహిళలు భక్తుల మధ్య నిర్వహించారు, మహిళలు భక్తులు తులసి దలాలు లక్ష్మీ దేవి అమ్మవారి వద్ద సమర్పించారు,ఇట్టి ఆధ్యాత్మిక వేడుకల్లో స్థానిక మహిళలు వికాస తరంగిణి వారి సౌజన్యము తో శ్రీ విష్ణుసహస్రనామస్తోత్ర పారాయణం జరిగింది, దీనికి ముమ్మందు మహిళలు కార్తీక దీప వత్తులు ఆలయ ద్వజస్తంభం వద్ద వెలిగించారు. ఆనంతరం తీర్థ ప్రసాద వితరనతో కార్యక్రమం సుసంపన్నం అయింది.



# ఎన్కతలలో రుద్ర మైసమ్మ తల్లిని కూల్చివేస్తే ఇక ఉద్యమమే





- మైసమ్మ ఆలయాన్ని రక్షించుకుందాం
- ఇండస్ట్రియల్ పార్క్ కోసం ప్రభుత్వం రైతుల భూములను స్వాధీనం
- ఎన్కతల గ్రామ రైతులను నమ్మించి మోసం చేసిన అధికారులు

బజరంగ్దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివరాం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
**మోమిన్ పేట్ మండలం**

మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో మాదిగోని గుట్ట ప్రాచీన మైన గుడి చరిత్ర పరిసర ప్రాంత ప్రజలు కార్యకర్తలు హిందూ బంధువులు బజరంగ్దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరాంతో కలసి వచ్చి గుడి చరిత్ర వివరంగా వారికి జరిగిన అన్యాయాలను వివరించారు. సమాజానికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాదిగోనీ గుట్టలో రుద్ర మైసమ్మతల్లీ చాలా పవిత్రమైన దేవస్థానం కూల్చడం కుట్ర చేస్తే ఇక ఉద్యమమే అని అన్నారు.అభివృద్ధి పేరుతో మైసమ్మ ఆలయాన్ని కూల్చివేస్తామనడం సరైనది కాదని టీజీఐఐసీ అధికారులు కూల్చివేతకు గురి చేస్తే బజరంగదళ్ ఎట్టి పరిస్థితుల్లోనైనా పోరడడానికి సిద్ధంగా ఉన్నాం అని హెచ్చరించారు. 198 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అనాదిగా మైసమ్మ గుడి ఉందన్నారు. ఇక్కడ కొలువైన మైసమ్మ తల్లిని తరాలుగా కొలుస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి భూమిని రైతులకు కేటాయించడంతో దశాబ్దాలుగా గ్రామ రైతులు సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల పారిశ్రామిక అభివృద్ధి కోసం ఈ భూమిని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంనికి సేకరించి టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. కాగా పరిశ్రమల అభివృద్ధి కోసం పనులు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మైసమ్మ గుడిని తొలగించేందుకు ఐఐసి అధికారులు సిద్ధమయ్యారని అన్నారు. తరాలుగా తాము కొలుస్తున్న అమ్మవారి గుడిని తొలగించడం సరైనది కాదని ఐఐసీ అధికారులకు పనులు నిలిపి వేయవలసిందిగా డిమాండ్ చేశారు. అదేవిధంగా గుడికి కేటాయించిన 11 ఎకరాల భూమిని భూమి పోయిన రైతులకు ప్రతి ఇంట్లో ఒక జాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జి శివరాజ్ ప్రధాన కార్యదర్శి మాధవి కార్యదర్శి లక్ష్మయ్య సోషల్ మీడియా ఇన్చార్జి రాఘవేందర్ మీడియా ఇన్చార్జి మోహన్ రెడ్డి విజయలక్ష్మి పట్టణ ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి కొండల్ రెడ్డి శ్రీనివాస్ శ్రీకాంత్ ఎన్కతల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ఇంటింటి ప్రచారంలోయలమంచి ఉదయ్ కిరణ్ ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, సతీష్, వంశీ, ప్రవీణ్, శ్రీనివాసులు, నాగసాయి తదితరులతో కలిసి ఎస్పీఆర్ హిల్స్ పరిసర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను వినడమే కాకుండా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు ఉచిత బస్ ప్రయాణం, మహిళా శ్రేయోభివృద్ధి పథకాలు, యువతకు ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సదుపాయాల విస్తరణ, గృహ వసతి సదుపాయాల వంటి ప్రధాన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. యలమంచి ఉదయ్ కిరణ్ ప్రజలతో మమేకమై, కాంగ్రెస్ పార్టీ యొక్క సేవా తపన, సమాన అభివృద్ధి పట్ల నిబద్ధత, పారదర్శక పాలనను ప్రజల ముందుంచారు.



## మల్లంపేట ఆకాష్ లే ఔట్ లో ఉచిత వైద్య శిబిరానికి భారీ ఆదరణ..

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మల్లంపేట్ ఆకాష్ లేఔట్ లో జరిగిన మెగా ఫీజియోథెరపీ, డెంటల్ హెల్త్ క్యాంప్ ఉచిత వైద్య శిబిరానికి భారీ ఆదరణ లభించింది.భార్గవి ఫిజియోథెరపీ,ఒబిసిటీ క్లినిక్స్ మల్లంపేట్ వారి మొదటి వార్షికోత్సవం సందర్భంగా వారితో పాటు చైతన్య డెంటల్ క్లినిక్,విజయ డయాగ్నోస్టిక్స్ సంయుక్తంగా శ్రీ పల్లవి స్కూల్ వారి సహకారం తో ఆకాశ్ లేఔట్ లో నిర్వహించిన మెడికల్, ఫిజియోథెరపీ,డెంటల్ మరియు ఒబిసిటీ ఫ్రీ క్యాంప్ లో కాలనీవాసులు,మల్లంపేట్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి వారి ఆరోగ్య సమస్యలకు గాను ప్రముఖ సీనియర్ ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ కార్తికేన్ రాజు,ప్రముఖ డెంటల్ వైద్యులు మధు లని కన్సల్ట్ అవ్వడం జరిగింది.అలాగే విజయ డయాగ్నోస్టిక్స్ వారు నిర్వహించిన వివిధ రకాల పరీక్షలను చేపించుకోవడం జరిగింది.ఈ ఉచిత మెగా క్యాంప్ కి కాలనీవాసులు,ప్రజలు,శ్రీ పల్లవి స్కూల్ యాజమాన్యం శ్రవణ్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,బిఆర్ఎస్ ఐటి సెల్ కన్వీనర్ శశాంక్ రాజు,ఆకాశ్ లేఔట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




## గాజులరామారంలో 47 లక్షలతో మంజూరైన నూతన సిసి రోడ్డు పనులను పరిశీలించిన

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం బేగరా బస్తీవాసుల విన్నపం మేరకు నల్లపోచమ్మ గుడి నుండి మహంకాళి గుడి వరకు 47 లక్షలతో మంజూరైన నూతన సిసి రోడ్డు పనులను లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ బేగరా బస్తీ వాసులతో కలిసి సిసి రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది.అనంతరం బస్తీవాసులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కారించి హర్షం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ద్వారా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమా పథకాల లబ్ది ప్రజలకు చేరుతుందని తెలిపారు.ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి కృషితో నియోజకవర్గం గణనియంగా అభివృద్ధి చెందుతుందని గుర్తుచేసారు.ఈ కార్యక్రమంలో ఇంద్రసేనా రెడ్డి, ఇంద్రసేనా గుప్తా, ఆర్. బాలరాజ్, యాంసాగర్, విద్యాసాగర్, లచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, సురేష్, వెంకట్ స్వామి, జి.వి రమేష్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ గౌడ్, మురళి గౌడ్, దర్శన్ రెడ్డి, రఘు సాగర్, రఘు గౌడ్ గార్లతో పాటు బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక మాస వన భోజన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ..

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాసాని ఫామ్ హౌస్ కార్యాలయంలో కాపు సంఘం వారు ఏర్పాటు చేసిన కాపు వన భోజన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి మూమెంటును అందజేశారు.. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మాదాస్ వెంకటేష్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, స్థానిక నాయకులు, కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...





## కాలనీలమౌలిక వసతుల కల్పనకోసం, అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా..

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ..

**కాప్రా నీలగిరి వార్త..**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీ మౌలిక సదుపాయాల కల్పన కోసం, కాలనీల అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం రోజున కాప్రా డివిజన్ పరిధిలోని కాప్రా చెరువు అలుగు(కాప్రా చెరువు అలగు టూ ఎల్లారెడ్డి గూడ )సి.సి రోడ్, అలాగే శ్రీ సాయి శివ నగర్(ఆర్ టి సి కాలనీ) కాప్రాలో పనుల శంకుస్థాపన కి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్డు నిర్మాణానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ పలు కాలనీల అధ్యక్షులు , కాలనీ వాసులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మాలలను మోసం చేసిన పాలక వర్గాలకు ఓటు తో బుద్ధి చెప్పుద్దాం..

డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు..

**హైదరాబాద్ నీలగిరి వార్త..**

భారత రాజ్యాంగంపై కక్ష సాధింపులో భాగంగా ఎస్సీ లను మైక్రో వర్గీకరణ ద్వారా 58ఎస్సీ కులాల కు తీవ్రంగా అన్యాయం జరిగిందని, కుట్ర పూరిత వర్గీకరణ ను అడ్డుకోవాలని, ధర్మ పోరాటానికి సంసిద్ధులమై మాలల కి అవగాహన కల్పిస్తూ ఆదిశగా ప్రతీ ఒక్కరు మాలల న్యాయమైన వాటా కోసం ఆందోళనలు, నిరసనల తెలియపరుస్తూ ఓటు ద్వారా మాలలు ఒక్కటై పాలకులకు బుద్ధి చెప్పాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాలలకు పిలుపు ఇచ్చారు. ఆదివారం రోజు నగరంలోని కంటోన్మెంట్ నియోజకవర్గం రెజిమెంటల్ బజార్ లొ ఎడ్ల మధుకర్ ను సనత్ నగర్ నియోజక వర్గానికి అధ్యక్షుడు గా, పెరికి నితిన్ కుమార్ ను మల్కాజ్ గిరి పార్లమెంట్ అధ్యక్షుడు గా నియామక పత్రాల ను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాట్లాడుతూ అగ్రకులాల పార్టీ లు మాలలపై కక్ష కట్టి అశాస్త్రీయంగా కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు కావాలని మాలలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అధికారాన్ని దూరం చేశారని శ్రీకృష్ణ విమర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్, కేవీ సురేష్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు



## ఉచిత మెగా హెల్త్ కార్యక్రమంలో విశిష్ట అతిధిగా పాల్గొన్న కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్ కాలనీలో, మెడిప్రిక్స్ ఫార్మసీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హెూలీస్టిక్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ కార్యక్రమంలో విశిష్ట అతిధిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ పాల్గొన్నారు. ఉచిత హెల్త్ క్యాంపు కార్యక్రమం ఏర్పాటు చేసిన టీపిపిసీ స్పోక్ పర్సన్ మైదాం బాలకృష్ణ ని, మెడిప్రిక్స్ ఫార్మసీ యాజమాన్యము కు, శ్రీ శ్రీ హెూలీస్టిక్ హాస్పిటల్ యాజమాన్యన్ని ఈ సందర్బంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా టీపిపిసీ స్పోక్ పర్సన్ మైదాం బాలకృష్ణ, రాజారాజేశ్వరి నగర్ కాలనీ అధ్యక్షులు సుద్దపల్లి విజయకృష్ణ, మధు ముదిరాజ్, సంతోష్, రమణ, విశ్వేశ్వర రావు, సతేందర్ సింగ్, అజయ్ సింగ్, కే. శ్రీనివాస్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ యూత్ అధ్యక్షుడిగా - పుట్టల మధు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ నవంబర్ 2**

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా పుట్టల మధు ఎన్నికయ్యారు, ఆదివారం జరిగిన ఎలక్షన్స్ లో లో పుట్టల అనిల్ పై పుట్టల మధు 28 ఓట్ల ఆధిక్యంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షుడిగా గెలుపొందారు, ఈ సందర్భంగా అధ్యక్షులు మధు మాట్లాడుతూ వేములపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకున్న యూత్ సభ్యులందరికీ నా కృతజ్ఞతలు ఈ రెండు సంవత్సరాలలో నేను యువతను చెడుదోవ నుంచి మంచి మార్గంలో నడిపించడానికి సమాజం లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన కల్పిస్తూ విద్యా ఉద్యోగం ఉపాధి రంగాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి యువతకు ఆదర్శప్రాయంగా నిలిచే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు.




# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో ఎమ్మెల్యే బాలునాయక్

### రహ్మత్ నగర్ డివిజన్‌లోని ఎన్నికల ప్రచారం

**దేవరకొండ నీలగిరి వార్త**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మమత్ నగర్ డివిజన్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ బస్తీ లో ఉన్న చర్చ్ లో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహించి,నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 02 పై ఉన్న చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని క్రిష్టియన్ సోదర సోదరీమణులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అభ్యర్థించారు.



# తన్నీరు సత్యనారాయణ రావు మృతికి సంతాపం

### చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు

**దేవరకొండ ,నీలగిరి వార్త**



మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మృతి పట్ల దేవరకొండ పట్టణానికి చెందిన లకుమారపు మల్లయ్య సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం కీర్తిశేషులు సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర నాయక్, ఎచ్చ శ్రీకాంత్ , రజనీకాంత్, తదితరులు ఉన్నారు.

## విశ్వ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డుఅందుకున్న సోషల్ ఆర్గనైజర్ కారింగుల సైదులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 2**

మునగాల:మునగాలపరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన కారింగుల సైదులు, కు విశ్వజనని సేవారత్నం అవార్డు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నాంపల్లి లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో అవార్డు ను అందుకోవడం జరిగింది,ఈ ఈ సందర్భంగా కారింగుల సైదులు మాట్లాడుతూ, విశ్వ జనని ఫౌండేషన్ వారు నేను చేస్తున్న సేవా కార్యక్రమాలకు సోషల్ ఆర్గనైజర్ గా గుర్తించి ప్రతిభ పురస్కార అవార్డును అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఈసందర్భంగావారు అన్నారు, ఈకార్యక్రమంలో వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, సినీ ప్రముఖులు శ్రీనివాసరావు, పృధ్వీరాజ్, గౌతమ్ రాజు, ప్రముఖ న్యాయవాది కె.ఎల్.ఎన్.ప్రసాద్, ఫౌండర్ చైర్మన్ బొగ్గవరపు బ్రహ్మానందం, తదితరులు పాల్గొన్నారు.




# కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ

### సామాజిక సంఘటిత శక్తిని చాటేందుకు వేదికగా వన సమారాధన

### వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో ఘనంగా ఆర్యవైశ్యుల కార్తీక వన సమారాధన

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్ సౌజన్యంతో పట్టణానికి సమీపంలోని గాంధీ నగర్ లో గల దివంగత నేత మీలా సత్యనారాయణ తోటలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు, సంఘ నాయకులు, కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమశివునికి ప్రత్యేక అభిషేకాలతో పాటు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి వన భోజనం చేశారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరు స్తుందన్నారు. సామాజిక సంఘటిత శక్తిని చాటేందుకు వేదికగా వన సమారాధన కార్యక్రమాలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వన సమారాధనతో మన సంస్కృతి, సంప్రదాయాలపై చిన్నారులకు అవగాహన కలగడంతో పాటు బంధం, స్నేహం బలపడతాయని అన్నారు.వన సమారాధన కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన వారందరిని అభినందించారు. ఈ వేడుకలలో వందలాదిమంది ఆర్యవైశు





్యలు పాల్గొన్నారు. చిన్నారులకు,పెద్దలకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు మీలా మహాదేవ్, మీలా వాసుదేవ్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింగిరికొండ రవీందర్, ఈగ వెంకటేశ్వర్లు, తోట శ్యాంప్రసాద్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కార్యక్రమ ఆర్గనైజర్లు కలకోట లక్ష్మయ్య,పబ్బతి వేణుమాధవ్, చల్లా లక్ష్మీకాంత్, కక్కిరేణి చంద్రశేఖర్, ఈగ దయాకర్, చల్లా లక్ష్మయ్య, శ్రీరంగం రాము, దేవరశెట్టి సత్యనారాయణ, గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య , పోలా రాధాకృష్ణ, బెలిదే శ్రీనివాస్ , మిట్టపల్లి రమేష్,మంచాల శ్రీనివాస్, మనసాని నాగేశ్వర రావు, నూక రవి శంకర్, దేవ రశెట్టి వెంకటేశ్వర్లు,తాళ్లపల్లి రామయ్య, చింత వెంకన్న , గుడుగుంట్ల విద్యాసాగర్ ,బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, బ్రహ్మదేవర సరస్వతి, మీలా విజయ, మీలా వీరమణి, మిట్టపల్లి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# నరసింహపురం గ్రామంలో న్యూ జనరేషన్ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను ప్రారంభించిన మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్

### క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయి ఎస్టై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 2**

మునగాల:మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా, ఈనెల 5వ తేదీన జరిగే కోదండరామస్వామి కళ్యాణం సందర్భంగా న్యూ జనరేషన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు,తెలుగు రాష్ట్రాల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక ఆరోగ్యానికి దోహదప డుతాయని,క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి క్రీడాకారుడు ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ, వీరబోయిన వినోద్,వీరబోయిన శ్రీను,వీరబోయిన ముత్తయ్య, మిడిసెనమెట్ల నరసింహా రావు, కాశీ విశ్వనాథం,అల్లి చిన్న రామయ్య,నరేష్,విజయ్, వీరబాబు, సతీష్, సాయి. మురళీ రామయ్య,వెంకటేష్,నరేష్, మరియు న్యూ జనరేషన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను,లబ్ధిదారులకు అందజేస్తున్న - ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

### పేదింటి ఆడపడుచులను ఆదుకోవడమే ప్రభుత్వం లక్ష్యం ఎమ్మెల్యే ఎన్ పద్మావతిరెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 2**

మునగాల: మండలపరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన, కళ్యాణ లక్ష్మి చెక్కులను కోదాడశాసన సభ్యురాలు ఉత్తం పద్మావతిరెడ్డి, క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీచేశారు, ఈసందర్భంగావారు మాట్లాడుతూ, పేదింటి ఆడపడుచులను ఆదుకోవడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు,లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కులను శనివారం ఆమె పంపిణీచేశారు, ఈకార్యక్రమంలోఆర్డిఓసూర్యనారాయణ,మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ మండలఉపాధ్యక్షులు కాలే సామెల్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి ప్రజావాణి రద్దు కమిషనర్ చాహాత్ బాజ్ పాయి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రేటర్ వరంగల్ లో జలమయమైన ప్రాంతాల్లో శానిటేషన్, పునరుద్దరణ, వాటిల్లిన నష్టం నమోదులో బల్దియా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున నవంబర్ 3 తేదీన సోమవారం జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లుజి డబ్ల్యూఎంసీ కమిషనర్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి నేడోక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని గమనించి గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని కమిషనర్ కోరారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ చిర్ర సైదులు ప్రథమ వర్ధంతి

### చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మండల మాజీ వైస్ ఎంపీపీ కోలిశెట్టి బుచ్చి పాపయ్య"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 2**

మునగాల:మండలపరిధిలో తాడ్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ చిర్ర సైదులు వర్ధంతి సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశేట్టి బుచ్చి పాపయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిర్ర సైదులు ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికల పని చేయాలని కోరారు. అనంతరం సైదులు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, సొసైటీ మాజీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు సోమపంగు గోపి,సాయి, కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# కాశిబుగ్గలో ఆటో డ్రైవర్ అనుమానాస్పద మృతి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాశిబుగ్గ శాంతినగర్‌లో ఓ ఆటో డ్రైవర్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ సంఘటనపై మృతుడి తల్లి ఎండి. రేహానా (60) ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంతేజార్ గంజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రేహానా అక్టోబర్ 24న తన చెల్లెలి భర్త ఘౌస్ పాషా అనారోగ్యంతో ఉన్నందున హన్మకొండకు వెళ్లి అక్కడే కొన్ని రోజులు గడిపింది. అక్టోబర్ 27న ఉదయం 8 గంటల సమయంలో వారి ఇంట్లో కిరాయికి ఉంటున్న రేజియా అనే మహిళ, రేహానా కుమారుడు ఎండి. అహ్మద్ ఖాన్ (38) తల భాగంలో గాయాలతో, రక్తస్రావంతో అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని గుర్తించి ఫోన్ ద్వారా రేహానాకు సమాచారం అందించింది.తక్షణమే ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు అహ్మద్ ఖాన్‌ను ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి వరంగల్ సంరక్ష హాస్పిటల్‌కు, అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ నవంబర్ 1వ తేదీ సాయంత్రం 7.17 గంటలకు అహ్మద్ ఖాన్ మృతిచెందాడు.తన కుమారుడు తల, ముఖ భాగాల్లో తీవ్ర గాయాలతో మృతిచెందాడని, ఈ ఘటన వెనుక కారణాలన తెలియాల్సింది ఉందని పోలీసులు తెలిపారు.



# నీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలి

**నగర మేయర్ గుండు సుధారాణి. వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్, ధర్మసాగర్ రిజర్వాయర్ల క్షేత్రస్థాయి సందర్శన.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. ఆదివారం హనుమకొండ పరిధి వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్,ధర్మసాగర్ రిజర్వాయర్లను మేయర్ ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా తీరును పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. తాగునీరు రంగుమారి వస్తున్నదని పలు ప్రాంతాలు నుండి ఫిర్యాదులు వచ్చిన దృష్ట్యా క్షేత్ర స్థాయిలో వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్,ధర్మసాగర్ రిజర్వాయర్ ను సందర్శించి నీటిని పరిశీలించడం జరిగిందని, ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఎగువ ప్రాంతాల్లో నుండి చెరువుల నీరు రిజర్వాయర్ లో ప్రవేశించడం వల్ల కొద్దిగా రంగు మారిందని, రెండు రోజుల్లో నీటి రంగు సామాన్య స్థితికి వస్తుందన్నారు. నీరు కలుషితం కాకుండా అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారిచేసినట్లు మేయర్ తెలిపారు. అనంతరం వివేక్నగర్, సమ్మయ్య నగర్, అమరావతి నగర్ ప్రాంతాల్లో సందర్శించి మాట్లాడుతూ వరద నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని వరద ప్రభావిత ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం తో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టి వ్యాధులు సంక్రమించకుండా చర్యలు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఈ లు రాజ్ కుమార్ సారంగం సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నా.రు



# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ"

నీలగిరి వార్త వైరా/

మహిళలు ఆర్థికంగా తోడ్పాటును ఇచ్చే విధంగా కుట్టు మిషన్లు ఉపయోగపడతాయని ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి నందు వైరా కి చెందిన ఇద్దరునిరుపేద మహిళలకు కుట్టుమిషన్లు అందజేసే కార్యక్రమంలో పాల్గొ నీ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ఎంతోమంది మహిళలకు వారు ఉపాధి ఉపయోగపడే విధంగా పలు రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరిగి గిందని భవిష్యత్తులో నిజమైన నిరుపేదలకు ఇదేవిధంగా సహకారం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ కోఆర్డినేటర్ యు శ్యాంబాబు రీజన సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ తదితరులు పాల్గొని వైరా కి చెందిన పటాన్ గౌస్ బేగం షేక్ చిన్న పుల్లబీలకు కుట్టుమిషన్లు అందజేశారు




# బీసీ జెఏసి ఆధ్వర్యంలో హైదరాబాద్ కు పెద్ద ఎత్తున తరలి వెళ్లిన బీసీ శ్రేణులు

**వరంగల్ జిల్లా అధ్యక్షులు, బీసీ, జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్ బంజారాహిల్స్, కళింగ భవన్ లో జరిగే బీసీ జెఏసి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, బీసీ జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ఒక బస్సు, 2 కార్లలో పెద్ద ఎత్తున వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ మేమెంతో మాకంతా రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు అనే నినాదంతో గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి అదే విధంగా బీసీ లకు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం సాధించడానికి బీసీ జెఏసి ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్ కళింగ భవన్ లో జరిగే రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల నుండి బీసీ జెఏసి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఒక బస్సు, 2 కార్లలో పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు, జెఏసి వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా కార్యదర్శులు మారబోయిన రాములు యాదవ్, గాదగోని బిక్షపతి గౌడ్ లు, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, దుగ్గొండి మండల జెఏసి చైర్మన్ బండారి ప్రకాష్ ముదిరాజ్ చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నూనె రంజిత్ ముదిరాజ్, కందాల వెంకటేశ్వర్లు, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక, చెన్నూరి స్వామి ముదిరాజ్, కొక్కు అశోక్ ముదిరాజ్, మోకిడే శ్రీకాంత్ లతో పాటు బీసీ జెఏసి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి పాల్గొన్నారు.



# అరి గోస పడుతున్న అన్న దాత

**నష్ట పరిహారం చెల్లించకపోతే చావే శరణ్యం అంటూ ఆవేదన**

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో మొంథా తుపాను రైతుల కంట కన్నీరు మిగిల్చింది. తుపాను విలయానికి లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మిరప నీట మునిగాయి. తాజాగా నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన గడ్డం లక్ష్మయ్య అనే రైతు తనని ప్రభుత్వం ఆదుకోవాలని లేకపోతే... తనకు చావే శరణ్యం అంటూ సోషల్ మీడియా వేదికగా అధికారులను వేడుకుంటున్నాడు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి 14 ఎకరాల్లో వరి సాగు చేశానని కోత కోసే సమయానికి తుపాను ప్రభావంతో నష్టం వాటిల్లిందని ఆవేదన చెందు తున్నాడు. ఇప్పటికి వరకు వ్యవసాయ అధికారులు పంట నష్టంపై ఎలాంటి సర్వే చేపట్టలేదని అడిగితే పైనుండి మాకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదంటున్నారని వాపోయాడు.

### గత ' బోనస్ ' భోగస్సేనా?

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత యాసంగిలో 1.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వానికి రైతులు విక్రయిస్తే అందుకు చెల్లించాల్సిన రూ. 65 కోట్ల బోనస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికి వరకు రైతుల ఖాతాలో జమ చేయలేదు. ఇప్పటికైనా గత బోనస్ పైసలు ప్రభుత్వం తమ ఖాతాల్లో జమ చేస్తే జరిగిన తీవ్ర నష్టాన్ని కొంత మేర తట్టుకోని నిలబడ గలమని రైతులు వేడుకుంటున్నారు. తాజాగా రేవంత్ సర్కార్ వానకాలం సీజన్ ధాన్యాన్ని కొనుగోలు చేయటం కోసం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేస్తుంది. దలారులను నమ్మి మోస పోవొద్దంటు రైతులకు సూచిస్తున్న వ్యవసాయ అధికారులు గత బోనస్ డబ్బులు ఎప్పుడిస్తారని అడిగితే మాత్రం బోగస్ మాటలు చెప్పుతున్నారు. సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి ఉన్న ఈ జిల్లాలో రైతులకు ఇలాంటి దుస్థితి దాపరించటమేంటని రైతులంటున్నారు...



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ పిసిసి అధ్యక్షులు హనుమంతరావు కలిసిన.

**వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఆదివారం హైదరాబాదులో జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దలు మాజీ పీసీసీ అధ్యక్షుడు హనుమంతరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ గ్రేటర్ కాంగ్రె స్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

# నవంబర్ 16 న జరిగే పద్మశాలి ల కార్తీక మాస

**వన భోజనాల కార్యక్రమం విజయవంతం చేయాలి. వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు లయన్ డాక్టర్, ఆడెపు రవీందర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం సమావేశం పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆడెపు రవీందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు ఆడెపు రవీందర్ మాట్లాడుతూ ఈనెల 16న చింతల్ బ్రిడ్జి కోర్టు రోడ్డు లో గల గ్రౌండ్లో పద్మశాలీల కార్తీకమాస మన భోజనాల కార్యక్రమం నిర్వహించినట్లు. వనభోజనాల కార్యక్రమాలకు చేనేత కార్మికులు,సొసైటీ కార్మికులు, సొసైటీ ప్రతినిధులు, పరపతి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు ఆహ్వాన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వద్నాల నరేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు, పట్టణ అధ్యక్షులు డి ఎస్ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్, పో పా జిల్లా అధ్యక్షుడు గుండు కామేశ్వర్, జిల్లా పద్మశాలి నాయకులు బాసాని శ్రీనివాస్, బైరి శ్యాంసుందర్, ప్రొఫెసర్ వంగరి సూర్యనారాయణ, కూచన కాంతి కుమార్, ఆడెపు వెంకటేష్, బైరి మురళీకృష్ణ , తుమ్మ రమేష్, చిలువేరు రవీందర్, మార్గం ఎల్లయ్య, జింజిరాల వేణు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతి చెందడం జరిగింది. ఆదివారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హైదరాబాదులోని హరీష్ రావు నివాసానికి వెళ్లి సత్యనారాయణ రావు మృతి పట్ల సంతాపం తెలిపి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



# వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు చెల్లించాలి.. బీఆర్ఎస్ డిమాండ్..!

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం....



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో మొంథా తుపానుతో వందల ఎకరాలు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారాన్ని తక్షణమే ఇవ్వాలని నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడారు. మొంథా తుఫానుతో వరి, పత్తి, మిర్చి, ల వందలాది మంది అన్నదాతల కుటుంబాల బతుకులు అగమ్యగోచరంగా మారాయని ఆందోళన వ్యక్తంచేశారు. పంట చేతికొచ్చే దశలో అధిక వర్షాలు, తుపాన్ వల్ల రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యారని తెలిపారు...ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించాలని నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని కోరుచున్నాము వ్యవసాయ అధికారులు పంట నష్టాలను గుర్తించుటకు మాకు ఏ విధంగా ఆదేశాలు రాలేదని చెబుతున్నారు. కావున నష్టపోయిన పంటలను గుర్తించి వారికి ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము....ఈ కార్యక్రమం లో వెన్నబోయిన శ్రీను, నాగుబండి శ్రీనివాస రావు, మరికంటి రేణుబాబు కోటి సైదారెడ్డి, హుస్సేన్, భూక్యా సుధాకర్, సోడేపొంగు ప్రశాంత్, నెల్లూరి లీలా ప్రసాద్, మాదాసు ఆదాం, లింగం ఎలమంద, గడ్డం లక్ష్మయ్య, శ్రీకాంత్, కిషోర్,ఎండి వాజిద్, మండల పార్టీ నాయకులు కోరుతున్నారు..

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు, నష్ట ప్రభావం పై ప్రాథమిక అంచనా కోసం సర్వే చేస్తున్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం నాటి ప్రజావాణి రద్దు కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రకటనలో వెల్లడించారు.

# వాగులో కొట్టకపోయినా డీసీఎం డ్రైవరు మృతదేహం లభ్యం

నీలగిరి వార్త వైరా/

కొనిజర్లమండలం అంజనాపురం గ్రామం వద్ద నిమ్మల వాగుపై వరద నీటిలో కొట్టకపోయినా డీసీఎం వ్యాన్ డ్రైవర్ మృతదేహం లభ్యమయింది ఆదివారం వరదలు తగ్గడంతో డ్రైవర్ మృతదేహం వాగు వద్ద లభ్యమైనట్లు స్థానికులు పోలీసులకు తెలియజేశారు క్లీనర్ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉంది క్లీనర్ కోసం గజ ఈతగాళ్లగాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు

# పారదర్శకంగా వాస్తవ సమాచారాన్ని నమోదు చేయాలి

నగర మేయర్ గుండు సుధారాణి.

28 వ డివిజన్ లో క్షేత్ర స్థాయిలో పర్యటన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరద ప్రభావం వల్ల నష్టపోయిన గృహాలు, కోల్పోయిన వస్తువుల సంబంధిత వాస్తవ సమాచారాన్ని పారదర్శకం గా నమోదు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.ఆదివారం బల్దియా పరిధి లోని 28 వ డివిజన్ లో మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి కొనసాగుతున్న సమాచార నమోదు ప్రక్రియ ను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వరద ప్రభావం వల్ల దెబ్బతిన ప్రాంతాలను పునరుద్ధరణ చేయాలని, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలని, శానిటేషన్ పునరుద్ధరణ తో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చేయాలని అన్నారు. ముంపు నివారణ చర్యల్లో భాగంగా నాలా ల పైన ఆక్రమణల తొలగింపు చేపట్టడానికి సంబంధిత విభాగాలకు సూచించి పరిష్కరిస్తారని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఆర్ ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# గోపాల్ పూర్ ఊర చెరువు కట్టకు మరమ్మతులు పూర్తి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హనుమకొండ గోపాల్ పూర్ ఊర చెరువులోనికి ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద నీరు చేరడంతో చెరువుకట్ట తెగిపోయి కింద ఉన్న కాలనీలు నీట మునగగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. మరమ్మతు పనులు అన్ని ఆదివారంతో పూర్తయ్యాయి.అక్టోబర్ 29వ తేదీన తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షంతో ఎగువ ప్రాంతాల నుండి గోపాల్ పూర్ ఊర చెరువు సామర్థ్యానికి మించి వరద నీరు చేరడంతో చెరువు కట్ట తెగింది. దీంతో వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ఇతర కాలనీలు ముంపునకు గురయ్యాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు తెగిన చెరువు కట్టను మట్టి, ఇసుక బస్తాలతో పూడ్చి వరద నీరు దిగువ ప్రాంతానికి వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఆదివారం సాగునీటి పారుదల శాఖ అధికారులు ఊర చెరువు కట్ట కి సంబంధించి పూర్తిస్థాయి మరమ్మతులు చేయించారు. చెరువు కట్ట మరమ్మత్తు, పునరుద్ధరణ చర్యలను సాగునీటి పారుదల శాఖ అధికారులు డిఈఈ కిరణ్ కుమార్, డిఈ హర్షవర్ధన్, ఏఈ నజ్మా ఖానం క్షేత్రస్థాయిలో పనులు పూర్తయ్యే వరకు పర్యవేక్షించారు.



# 40వ డివిజన్ లో భారీ వర్షాల వల్ల నష్టపోయిన

వరద బాధితుల వివరాల సేకరించిన అధికారులు.

అధికారులకు స్వయంగా ఉండి సహకారం అందించిన

స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇటీవల కురిసిన వర్షముల కారణంగా లోతట్టు ప్రాంతంలో నివసించువారి ఇండ్లు మునిగిపోయి ఇంటిలోని వస్తువులు కొట్టుకుపోయి ఖరాబైన వారందరూ ప్రభుత్వ అధికారులకు పూర్తిస్థాయిలో సమాచారం అందించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు 40 డివిజన్లోని డీకే నగర్ లో రెవెన్యూ అధికారులైన జవహర్ అవినాష్ బిల్ కలెక్టర్ రాజ్ కుమార్ వార్డ్ ఆఫీసర్ ప్రవీణ్ లు కలిసి ఇంటింటికి తిరుగుతూ వరద వల్ల నష్టపోయిన వారి ఇండ్లను పరిశీలించి కరాబ్ అయిన వస్తువులను పరిశీలించి వివరాలను సేకరించినారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ డివిజన్ లోని లోతట్టు ప్రాంతంలో నివసించే ప్రాంతమైన డీకే నగర్ కాలనీ రాబోవు రోజులలో వరద ముంపునకు గురి కాకుండా శాశ్వత పరిష్కారం కొరకు దేవాదాయ అటవీశాఖ మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావు వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్పాయ్ దృష్టికి తీసుకు వస్తానని డీకే నగర్ ప్రజలకు తెలియపరిచినారు స్థానిక నాయకులు వేముల లక్ష్మీనారాయణ ఎండి హసన్ కుండే రాజు మాదాసు రాజు లు ఉన్నారు.



# వాసవి క్లబ్ వరంగల్, శ్రీ శబరిమల సేవా సమాజ్, మహేష్ బాబు యువసేన, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

28వ డివిజన్ వరద

బాధిత150 కుటుంబాలకు

నిత్యవసర వస్తువుల

పంపిణీ చేసిన .28వ

డివిజన్ కార్పొరేటర్ గందె

కల్పన నవీన్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా మహేష్ బాబు యువసేన, వాసవి క్లబ్ వరంగల్, సెంట్రల్ శ్రీ శబరిమల సేవా సమాజ్ గందే నవీన్ అండ్ ఫ్రెండ్స్ యూనిట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ తూర్పు 28వ డివిజన్ లోని వరద ముంపు ప్రాంతాల్లోని ఎన్టీఆర్ కాలనీ బృందావన కాలనీ లో 150 కుటుంబాలకు నిత్యవసర సరుకులు 16 రకాలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎం ఆర్ ఓ శ్రీకాంత్, 28 డివిజన్ కార్పొరేటర్ గందే కల్పన నవీన్ , కొప్పుల అనిల్, శంకర్ సింగ్ కొత్తపెల్లి రాజేష్ బగల్ కళ్యాణ్, ఉట్ల అఖిల్, పొకల రము, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో వరంగల్ ఎమ్మార్వో శ్రీకాంత్ మాట్లాడుతూ వరద బాధితులకు ఇటువంటి సహాయం చేపట్టినటువంటి మహేష్ బాబు జిల్లా అధ్యక్షులకు గందె నవీన్ కి వారి బృందానికి మంచి కార్యక్రమం చేసినందుకు మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పనా నవీన్ మాట్లాడుతూ ఇటువంటి విపత్తి రావడం ఎంతో బాధాకరం నేను మీ అందరికీ నా వంతు సహాయం అందిస్తున్నాము అని బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా నేను ఖచ్చితంగా అధికారుల దృష్టికి మంత్రి దృష్టికి, ముఖ్యమంత్రి కి దృష్టికి ప్రతి ఒక్కరి దృష్టికి తీసుకెళ్లి వరద ముంపు రాకుండా నా వంతు ప్రయత్నం చేస్తానని మీకు హామీ ఇస్తున్నానని అని అన్నారు. ఇటువంటి విపత్తు రాకుండా తొందరగా అధికారులు శాశ్వత పనులు చేపట్టి డివిజన్లో ముంపు ప్రాంతాలు లేకుండా చేయాలని అధికారులను కోరారు. ఈ సహాయ కార్యక్రమాలు చేస్తున్న మహేష్ బాబు ఫ్యాన్స్ , లయన్స్ క్లబ్, శబరిమల సేవా సమాజ్, వాసవి క్లబ్ వారికి నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాం అని అన్నారు.



# వరద ప్రభావిత బాధితులకు అన్ని విధాల సహకారం అందిస్తాం

నగర మేయర్ గుండు

సుధారాణి. కమిషనర్ తో

కలిసి వరంగల్ లోని వివిధ

ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో

పర్యటన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరద ప్రభావిత బాధితులకు అన్ని విధాల సహకారం అందిస్తాం అని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు.ఆదివారం వరంగల్ పరిధి లో వరద ప్రభావానికి గురైన ఎన్టీఆర్ కాలనీ రామన్నపేట సంతోషిమాత కాలనీ ఫేజ్ 1 ,ఫేజ్ 2 గంగ పుత్ర కాలనీ ప్రాంతాలలో పాటు డి ఆర్ నగర్ ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతాలలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వరదల వల్ల నష్టపోయిన గృహాలను గుర్తించి సంబంధిత సమాచారాన్ని నమోదు చేయడం జరుగుతుందని భారీ వర్షాల వల్ల ఏర్పడిన బురద తో పాటు చెత్త చెదారం తొలగింపు ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని పరిశీలించిన మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశం మేరకు కొనసాగుతున్న అసెస్మెంట్ ను మేయర్ కమిషనర్ ఇరువురు పరిశీలించారు. వార్డు ఆఫీసర్లు రెవెన్యూ సిబ్బంది జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి అంచనా వేసి వాస్తవ సమాచారాన్ని అందజేయాలని వరంగల్ ప్రాంతంలో 5 జే సిబి లు హన్మకొండ ప్రాంతం లో 6 జేసీబీ లు, ట్రాక్టర్ ల సహాయంతో వరద వల్ల ఏర్పడిన బురదను తొలగించడం జరుగుతుందని అన్నారు.హన్మకొండ ప్రాంతం లోని ప్రగతి నగర్ వివేక నగర్ కాలనీ ప్రాంతాల్లో పర్యటించిన మేయర్ వరద ముంపుకు గురైన ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి మాట్లాడుతూ వరద ప్రభావం తో ఏర్పడ్డ బురద వ్యర్థాలను తొలగించడానికి 3 జే సి బి లు హిటాచీ యంత్రాలను వినియోగించి ట్రాక్టర్ ల ద్వారా చెత్తను తొలగిస్తున్నామని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలసి పత్తి, మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ప్రారంభించిన ఎమ్మెల్యే

దొంతి మాధవరెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నెక్కొండవ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ఆదివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తో కలిసి పత్తి,మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు వారు కోరుకున్న రోజే స్లాట్ బుకింగ్ చేసుకొని పత్తి తీసుకువస్తే కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అదే విధంగా ధ్యానం, మొక్కజొన్న రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులను, వ్యాపారులను ఆదేశించారు.రైతులు కూడా తేమ శాతం ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండేలా చూసుకొని తీసుకురావాలని కోరారు .జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని రైతులను కోరారు కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంట వివరాలను క్షేత్రస్థాయిలో అధికారులు నమోదు చేస్తున్నారని, పంట నష్టపోయిన రైతులు అధికారులను సంప్రదించా లన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, డీఆర్డీఓ రాంరెడ్డి,ఆర్డీవో ఉమారాణి , డీసీఓ నీరజ ,డీఎం సివిల్ సప్లయర్ సంధ్యారాణి , డీసీఎస్ఓ కిష్టయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, మార్కెట్ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్, హరీశ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# పెద్దమ్మతల్లి దేవాలయ 5వ వార్షిక మహోత్సవానికి హాజరైన

వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



హసన్పర్తి మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో ఐదవ వార్షికోత్సవోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పెద్దమ్మతల్లి సమేత పెద్దిరాజు స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఎంపీకి దేవస్థాన కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.తరువాత ఎంపీ డా.కడియం కావ్య పెద్దమ్మతల్లి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఆరోగ్యంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాఅని అన్నారు. గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేసిన దేవాలయ అభివృద్ధికి, సదుపాయాలపై అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముదిరాజ్ కమ్యూనిటికీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు పృథ్వీరాజ్, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ అధ్యక్షులు పెద్దమ్మ నరసింహరాములు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, వీసం సురేందర్ రెడ్డి, జన్ను రవీందర్, పుల్ల రవీందర్, కిరణ్, సురేష్, గంగన్న, రాజు, మహిళ డివిజన్ అధ్యక్షురాలు అనూష ఇతర ప్రజా ప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ప్రభుత్వం రైతులకునష్టపరిహారం చెల్లించాలి..

### బిజెపి కార్పొరేటర్ కాంటెస్ట్ ఊగిలే సుధాకర్ పటేల్

**నీలగిరి వార్త.**

విలేకరుల సమావేశంలో ఊగిలే సుధాకర్ పటేల్ మాట్లాడుతూ.. ముంతా తుఫాను బాధితులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి.రోడ్లు, వంతె నలను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలి.నష్టం అంచనా నివేదికలు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడం చేతులు దులుపుకునే చర్య. నష్టపోయిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిహారం ఇవ్వాలి.తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగానికి.. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ న్యాయం చేయాలి.గత రెండేళ్లుగా అకాల వర్షం వల్ల వేలాది మంది రైతుల పంటకి నష్టం జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ పంట పొలాలకు వెళ్లి పరిశీలించారు. కానీ ఒక పైసా కూడా రైతులకు ఇవ్వలేదు. తుఫాన్ నష్టానికి పరిహారాన్ని కేంద్రం నుంచి ఇవ్వమనడం ఎంతవరకు సమంజసం.జాతీయ విపత్తు ద్వారా వచ్చే సహాయం కన్నా.. రాష్ట్ర ప్రభుత్వం..నుంచి తక్షణసాయం అందించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని మీకు తెలియదా?మీరు ఎంత సహాయం అందిస్తున్నదననేది చెప్పలేదు. వర్షం వల్ల నష్టం విషయమై.. తక్షణమే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో ఫోన్ లో మాట్లాడారు. కనీసం వాతావరణాన్ని కూడా అంచనాలు వేయలేని స్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది.రాష్ట్రంలో కరువు వస్తే కేంద్రం మీద నెట్టడం ఎంతవరకు కరెక్ట్ మీరే ఆలోచించాలి.?మంత్రి పొన్నం ప్రభాకర్ ,దుద్దిల్ల శ్రీధర్ బాబు .. రైతులు ఏమి అమాయకులు కారు ..వాళ్లకు అన్ని విషయాలు తెలుసు. ఆగమేఘాల మీద జిల్లాకు వచ్చి ఒకరిద్దరు రైతులతో మాట్లాడి ఇది మా బాధ్యత కాదు.. కేంద్రం బాధ్యత అనడం ఎంతవరకు సమంజసం?రైతుల వద్దకు వచ్చి కూడా మీరు రాజకీయాలు చేస్తున్నారు. బాధ్యతాయుతమైన మంత్రులుగా ఉండి.. రైతుల వద్ద అలా మాట్లాడడం సరైనదా? కాదా? అనేది మీరు మీ ఆత్మవిమర్శ చేసుకోండి. మీరు ప్రతిపక్ష పార్టీలో నాయకుడి లాగా మాట్లాడుతున్నారు.మీ మంత్రివర్గం లో చర్చించి వెంటనే రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.



## దేశ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు దిరేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### నాగిరెడ్డిపేట్‌లో భగ్గుమన్న నిరసన జ్వాలలు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత దేశ గౌరవాన్ని కించపరిచే మరియు సైనికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడాన్ని ఖండిస్తూ, భారతీయ జనతా పార్టీ నాగిరెడ్డిపేట్ శాఖ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు.నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ ప్రజలకు మరియు భారత సైనికులకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పేవరకు, ముఖ్యమంత్రిని అడుగడుగునా అడ్డుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమాన్లు, నరేందర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజా గౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రాజు, విష్ణు, గోపాల్, అనిల్ రెడ్డి, సిద్ధి రాములు, విజయ్ గౌడ్ సహా బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కరీంనగర్ లో కిస్నా షోరూమ్ ప్రారంభోత్సవం..





**కరీంనగర్ ప్రతినిధినీలగిరి వార్త:**

తెలంగాణలో 5వ ప్రత్యేక షోరూమ్‌ను కరీంనగర్‌లో గౌరీశెట్టి కాంప్లెక్స్‌లో ప్రారంభోత్సవం.. కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా హాజరయ్యారు.ప్రారంభోత్సవాన్ని వేడుక జరుపుకోవడానికి, వజ్రాల ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై 75 శాతం వరకు తగ్గింపు,బంగారు ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై 25శాతం వరకు తగ్గింపును కిస్నా అందిస్తోంది, ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులపై అదనంగా 5శాతం తక్షణ తగ్గింపును అందిస్తోంది. కిస్నా ప్రత్యేక షాప్ %౦% విన్ ప్రచారాన్ని కూడా నిర్వహిస్తోంది, వినియోగదారులు వజ్రాలు , బంగారు ఆభరణాల కొనుగోలుపై 1000కు పైగా స్కూటర్లు , 200 కు పైగా కార్లను గెలుచుకునే అవకాశం ఉంది.హరి కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు %౦% మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా మాట్లాడుతూ "తెలంగాణ మాకు బలమైన , అభివృద్ధి చెందుతున్న మార్కెట్. రాష్ట్రంలో మా 5వ ప్రత్యేక షోరూమ్‌తో, కిస్నా తమ లక్ష్య కేంద్రీకృత రిటైల్ విస్తరణ వ్యూహాన్ని కొనసాగిస్తోంది, భారతదేశ వ్యాప్తంగా ప్రతి కీలక ప్రాంతంలో తమ కార్యకలాపాల ఉనికిని నిర్ధారిస్తుంది. భారతదేశంలోని ప్రతి మహిళకు వజ్రాభరణాలను అందుబాటులోకి తీసుకురావడానికి కోరడానికిగా చేయడానికి మేము మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నందున, ఇది మా లక్ష్యమైన 'హర్ ఘర్ కిస్నా'కి మమ్మల్ని మరింత దగ్గర చేస్తుంది.." అని అన్నారు.కిస్నా డైమండ్ %౦% గోల్డ్ జ్యువెలరీ సీఈఓ శ్రీ పరాగ్ షా మాట్లాడుతూ "కిస్నా యొక్క పరిధిని కరీంనగర్‌కు విస్తరించడానికి మేము సంతోషిస్తున్నాము.ప్రతి రోజు, ప్రతి మహిళ ప్రయాణంలో వజ్రాల ఆభరణాలను ఒక భాగంగా చేయడమే మా లక్ష్యం" అనిఅన్నారు.

## జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్ బాల్ కు అఖిలేష్ ఎంపిక...

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**



కరీంనగర్ లోని ఆల్ఫోర్స్ హైస్కూల్లో చదువుతున్న గాండ్ల అఖిలేష్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి అండర్ 17 ఫుట్ బాల్ గేమ్ సెలక్షన్లో ఎంపికయ్యారు. ఫుట్ బాల్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో సెలెక్ట్ చేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ సెలక్షన్ లో ఫుట్ బాల్ ఆడారు. ఎవరైతే చాకచక్యంగా గోల్ చేసి ప్రతిభ కనబరిచిన వారిని సెలెక్ట్ చేశారు. అందులో భాగంగానే అఖిలేష్ ను సెలెక్ట్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తర్వాత జోనల్ లెవెల్ సెలక్షన్స్ ఉంటాయని అక్కడ ఎవరైతే ప్రతిభను కనబరుస్తారో వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఫెడరేషన్ సభ్యులు చెప్పారు. సెలెక్ట్ అయిన ప్లేయర్స్ ని ఫెడరేషన్ సభ్యులు అభినందించారు.



## కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మూడవ కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించిన విశిష్ట అతిథులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి సరిత మూడవ కుమార్తె సౌభాగ్యలక్ష్మి పవన్ తో కళ్యాణ మహోత్సవం తేదీ 2 నవంబర్ ఆదివారం రోజున శ్రీనివాస కళ్యాణం మండపం వేములవాడ లో ఘనంగా విశిష్ట అతిథులు బంధువులు మిత్రుల మధ్య వివాహ వేడుక జరిగింది వధూవరులను అక్షతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర విశిష్ట నాయకులు అతిథులు తెలంగాణ ఉద్యమ ఫోరం అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు వేములవాడ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు గీతారెడ్డి జానకిరెడ్డి తెలంగాణ వేములవాడ జేఏసీ నాయకుడు బొజ్జ కనకయ్య నెరెళ్ల తిరుమల గౌడ్ ఉద్యమ పోర%శ% జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య రాజన్న సిరిసిల్ల జిల్లా కనకం కుమారస్వామి కరీంనగర్ రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు శ్రీనివాస్ డాక్టర్ ఆరెపు చెందు కనపర్తి హనుమన్లు, మొగులోజీ లక్ష్మీరాజం దొంగరి లక్ష్మీరాజం గుమ్మడి రాజేశం చిలుముల రమేష్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర వ్యాపార సంఘ సభ్యులు రాష్ట్ర నాలుమూలల నుండి వచ్చిన కళాకారుల బృందం మరియు మిత్రులు బంధువులకు మా యొక్క కుమార్తె వివాహానికి వచ్చి ఆశీర్వదించిన విశిష్ట అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన యెల్ల పోశెట్టి సరిత దంపతులు మీఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరుకున్న అని తెలిపారు













## వినాయక విగ్రహానికి శాశ్వత మండపం నిర్మాణం:

### బీజేపీ రాష్ట్ర నాయకులు డాఎం పైడి ఎల్లారెడ్డి

**నీలగిరి వార్త - ఎల్లారెడ్డి ప్రతినిధిఎల్లారెడ్డి**

బీజేపీ రాష్ట్ర నాయకులు, డాక్టర్ పైడి ఎల్లారెడ్డి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం, తాడ్వాయి మండలం, సంతాయిపేట గ్రామంలో ఉన్నటువంటి భీమేశ్వర ఆలయం పరిధిలోని వినాయక విగ్రహానికి ఆయన గతంలో ఇచ్చిన మాట ప్రకారం శాశ్వత మండపాన్ని నిర్మించారు.ఈ మండప నిర్మాణానికి డాఎం పైడి ఎల్లారెడ్డి రూ. 2,50,000/- నిధులు ఇవ్వడం జరిగింది. మండపం నిర్మాణం పూర్తయిన సందర్భంగా, ఆయన శివయ్య (భీమేశ్వర స్వామికి) మరియు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శాశ్వత మండపాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాఎం పైడి ఎల్లారెడ్డి గారు మాట్లాడుతూ, పురాతన ఆలయాలను కాపాడడం, వాటికి పూర్వవైభవం తీసుకురావడం అనేది హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉద్ఘాటించారు. ఆ పునర్నిర్మాణంలో తనవంతు భాగం ఉండడం పట్ల ఆయన చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే, శివయ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మరియు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఇంకేకాకుండా ఇతర సేవా కార్యక్రమాలుదా !!పైడి ఎల్లారెడ్డి కేవలం ఆలయాలకే కాకుండా, ప్రజల సౌకర్యార్థం పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు: వారం రోజుల క్రితం ఎల్లారెడ్డిలోని అయ్యప్ప స్వామి ఆలయం లోని మరుగుదొడ్ల నిర్మాణానికి ముందుకొచ్చి నిధులు ఇచ్చారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అనేక గ్రామాలకు వాటర్ ప్యూరిఫై సిస్టం ( ఆర్వో ప్లాంట్ల)ను ఉచితంగా అందజేశారు.ఎంతో దాన గుణమున్న డాఎం పైడి ఎల్లారెడ్డి ని స్థానిక ప్రజలు, బీజేపీ కార్యకర్తలు మరియు భక్తులు అభినందిస్తున్నారు. ఆయన చేస్తున్న ఈ సేవలు ఎందరికో ఆదర్శనీయమని కొనియాడుతున్నారు.



## గవిచర్ల బాలికల మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం సంగె మండలంలోని గవిచర్ల బాలికల మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనించారు.బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. తాజా కూరగాయలు వినియోగించాలని, ఈగలు, దోమల బెడద లేకుండా పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల్లో గల ముళ్ల పొదలను తొలగించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు.ఏమైనా సమస్యలు ఉంటే ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టెలో వేయాలని కలెక్టర్ విద్యార్థులను కోరారు.ఈ సందర్భంగా రెసిడెన్షియల్ పాఠశాలలో కావలసిన సదుపాయాల గురించి విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకోరగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట డిబిసిడిఓ పుష్పలత, తహసీల్దార్ రాజ్ కుమార్, వార్డెన్, తదితరులు ఉన్నారు..



# ఎల్లారెడ్డిలో ఘనంగా సమస్త ఆత్మల దినోత్సవం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

ఎల్లారెడ్డి సి.యస్.ఐ. చర్చ్ కంపౌండ్ లో నివసిస్తున్న క్రైస్తవ సోదరులు ఆదివారం సమస్త ఆత్మల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు. సి. యస్. ఐ ప్రాస్పెక్టర్ ఇంచార్చ్ రెవ, ఇ.ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సమాదుల వద్ద పూలతో సుందరంగా అలంకరించి సమాది చుట్టు దీపాలను వెలిగించి మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతు ఇ%శీ%న్చార్జి మృతుల కుటుంబ. సభ్యులతో కలిసి క్రీస్తుని సుతిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారు. ఈ కార్యక్రమంలో ప్రాపర్టి సెక్రెటరి మంత్రి సాల్మాన్ రాజ్ ,ప్రొఫిషనల్ ఎడ్యుకేషనల్ సెక్రటరి కారంగుల సుజిత్ ప్రాస్పరెంట్ సెక్రటరీ %డ% సి.హెచ్. యాకోబ్ ట్రెజరర్ విజయ్ ,సువర్ట్. స్వామిదాస్ తదితరులు పాల్గోన్నారు.



# మంత్రి వర్గాన్ని పునర్వ్యవస్థీకరించుటలో బీసీ జనాభ ధామాషాన మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నవంబర్ 3 న రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు ప్రతికూలంగా ఉంటే ఎన్నికలు జరుపవద్దు రిజర్వేషన్లను చట్టబద్ధంగా సాధించాకే ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిబీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్–ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పొలాస నరేందర్ రాష్ట్ర క్యాబినెట్ లో సీఎంతో సహా మొత్తం 18 మందికి అవకాశం ఉండగా మొదటి విడతలో 12 మందితో రెండవ విడతలో ముగ్గురితోమూడవ విడుతలో ఒకరితో మొత్తం 16 మందితో క్యాబినెట్ ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని క్యాబినెట్ లో మరో ఇద్దరినీ నియమించాల్సి ఉన్నదనీ నియమించాల్సిన ఇద్దరినీ బీసీలనే బీసీ జనాభ దామాషన క్యాబినెట్లో బీసీలకు కోటా దక్కలేదని రాష్ట్ర జనాభాలో బీసీ జనాభా 56.7 శాతం ఉన్నందున బీసీలకు రావాల్సిన కోటా క్యాబినెట్ లో ఖాలీగా ఉన్న మరో రెండు మంత్రి పదవులను బీసీలకు కేటాయించాలని ప్రాముఖ్యత కల్గిన శాఖల ను కేటాయించాలని ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో కూడ బీసీ జనాభా దామాషా ప్రకారం పోస్టులు కేటాయించ బడడం లేదని త్వరలో మంత్రి వర్గంలో భారీ ప్రక్షాళన జరగనున్నట్లు తెలుస్తుందని మంత్రి వర్గాన్ని పునర్వ్యవస్థీకరించుటలో సామాజిక వర్గాలకు సమన్యాయం పాటించాలని ఉమ్మడి కరీంనగర్ పొలాస నరేందర్ సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను కోరుతూ బీసీలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టుచున్న శాంతియుత ఉద్యమాలకు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ప్రజా ప్రతినిధులు ఉన్నత అధికారులు, అఖిలపక్షం భాగస్వాములు కావాలని బీసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపాలని పొలాస నరేందర్ విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు

# ఆపరేషన్ సింధూర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సింధూర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయటం జరిగింది.ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల పాలనలో ఒక్క మంచి పని చేయకపోవడంతో ఓటు అడిగే ముఖం లేక రాష్ట్ర ముఖ్య మంత్రి సైనికులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆపరేషన్ సింధూర్ నీ అవమానిస్తూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సమంజసం కాదు అని, జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో ఓటమి భయంతోనే రేవంత్ రెడ్డి బీజేపీ పై, కేంద్ర మంత్రులపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లోకి సరిహద్దు వివాదాలను, సైనికులను తీసుకు రావద్దు అని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన హామీ నీ ఒక్కటి నెరవేర్చలేదని అలాంటి కాంగ్రెస్ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఆపసోపాలు పడుతుందని అన్నారు. దిష్టి బొమ్మ పోలీసులు అడ్డుకుంటే రేవంత్ రెడ్డి చిత్ర పటాన్ని కాల్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కరీంనగర్ లో..9వ రాష్ట్ర వైద్య సదస్సు..





## ముఖ్య అతిథులుగా మంత్రులు ఎమ్మెల్యేలు...

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

కరీంనగర్ పట్టణంలో బైపాస్ లో ఉన్న వి కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర సదస్సు అట్ట సంఘం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ రామ్ కిరణ్ పలాస మాట్లాడుతూ 21 అంశాలతో దేశస్థాయిలో రాష్ట్రస్థాయిలో వైద్యులతో సైంటిఫిక్ సెషన్స్ జరిగాయని తెలిపారు.కార్యక్రమంలో క్యాన్సర్ కు సంబంధించి ఆధునిక నిర్ధారణ నివారణ చికిత్సల గురించి డాక్టర్ నిషిత్ మరియు డాక్టర్ వసంత కుమారి, డాక్టర్ చిన్ని నాయక్ ఆధునిక ఎండోస్కోప్ గురించి వివరాలు తెలియజేశారు డాక్టర్ రమేష్ డాక్టర్ రిషిత డాక్టర్ రోహన్ కరీంనగర్లో అందించే అత్యున్నతక సేవలను గురించి మాట్లాడినారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి సభలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు కవంపల్లి సత్యనారాయణ, గంగుల కమలాకర్ ఐఎంఎ నేషనల్ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ అతిదల విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని విజయవత్వానికి ముందుకు సాగించారు . ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కిషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎం ఎల్ ఎన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో కరీంనగర్ అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ కార్యదర్శి మహేష్ బాబు కోశాధికారి నీలిమ పలువురు సీనియర్ వైద్య డాక్టర్లు పాల్గొన్నారు.

# భారత దేశ సైనికులకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

## బిజెపి నాయకులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో ఓడిపోతామనే భయంతో అధికారం కోసం రెండు సంవత్సరాలు గడిచిన అమలు కాని హామీలు ఇచ్చి 100 రోజుల్లో పూర్తి చేసామని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా పూర్తికాకపోవడంలో విఫల మైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఆపరేషన్ సింధూరను అపహాస్యం పాలు చేసే విధంగా పాకిస్తాన్ పై బాంబులేసే దమ్ము లేని బిజెపి జూబ్లీహిల్స్ ఎన్నికలలో ఓటర్ వార్మింగ్ బాంబ్ నిర్వహిస్తారా అని చెప్పి పాకిస్తాన్ కు మద్దతు ఇచ్చే విధంగా మాట్లాడుతూ ఈ దేశ సమగ్రతను సైనికులను కించపరిచే విధంగా ఒక సీఎం మాటలు ఉండడం రాష్ట్ర ప్రజలకి అవమానపరిచేల ఉందని జిల్లా ఉపాధ్య క్షులు బత్తిని దేవేందర్ అన్నరు.వెంటనే దేశ సైనికులకు ఆపరేషన్ సింధూర్ నిర్వహి ంచిన ఉత్తమమైన టువంటి మహిళ మేజ ర్లకు క్షమాపణ చెప్పలి .క్షమాపణ చెప్పని ఎడల సీఎం ఇంటిని మరియు క్యాంప్ ఆఫీసును ముట్టడి చేస్తామని చెప్పి కాం గ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం గారిని హెచ్చ రిస్తున్నామ్.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పొతు గంటి,సాయిలు పట్టణ అధ్యక్షులు అగల్ దివిటి రాజేష్ మాజీ మండల అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి ,మాజీ జనరల్ సెక్రెటరీ నరేష్ పీకే, సీనియర్ నాయకులు బాలరాజ్ ,పట్టణ జనరల్ సెక్రెటరీ కుచులకంటి, శంకర్, పద్మ శ్రీను ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్ పులి, రమేష్ కోశాధికారి గజానంద్ యువ నాయకులు హరికృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలి..

## కే శి పెద్ది శ్రీధర్ రాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం.

**నీలగిరి వాం**

బీసీ సంఘాల పక్షాన మద్దతు ప్రకటిస్తున్నాం రెండు దశాబ్దాల పోరాట ఫలితంగా రియంబర్స్మెంట్ పథకాన్ని 2008 సంవత్సరంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా పథకాన్ని ప్రకటించారు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయక అటు కళాశాలలను విద్యార్థులను అయోమయంలోకి నెట్టుతున్నారు. చాలామంది పేద విద్యార్థులు ప్రభుత్వం ఇచ్చే నిధులతో చదువుకోవాలన్న ఆకాంక్షతో కళాశాలలో చేరగా ప్రభుత్వం మొండి వైఖరితో ఫీజుల బకాయిలను విడుదల చేయడం లేదు దీనివల్ల చాలా కళాశాలలు జీతాలు ఇచ్చే పరిస్థితిలో లేక ఇబ్బందులు గురవు తున్నాయి చాలా కళాశాలలు మూత పడ్డాయి ప్రభుత్వం కావాలని నిధులు విడుదల చేయడం లేదు పేద విద్యార్థులకు సంబంధించిన పథకంలో కావాలని తప్పుడు ప్రచారం చేస్తుంది కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అన్ని విద్యాసంస్థల ఉపాధ్యాయులు యాజమాన్యాలు మద్దతు ప్రకటించాయి ప్రతి మూడు నెలలకు ఒకసారి నిధులు విడుదల చేస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు నిధులు విడుదల కావడం లేదు రేపటినుండి కళాశాల బందుకు బీసీ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాయి. వారి ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని ప్రకటి స్తున్నాం ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో రెండు దశాబ్దాలు పైగా రెబర్స్మెంట్ పథ కాన్ని అమలు చేయాలని పోరాటం చేసి సాధించుకున్నది ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం లాగే నిధులు విడుదల చేయ కుండా కళాశాలలతో ఆటలాడు కుంటు న్నారు విద్యార్థుల జీవితాలతో ఆడుకుం టున్నారు వెంటనే నిధులు విడుదల చేసి కళాశాలలను విద్యార్థులను ఆదుకోవాలని



ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

# మాజి మంత్రి హరీష్ రావును పరమర్శించినా చెల్మేడ

## హరీష్ రావు తండ్రి మరణించిన సందర్భంగా పరామర్శ వేములవాడ బిఆర్ఎస్ ఇంచార్జీ చల్మెడ లక్ష్మినరసింహరావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఇంచార్జి చల్మెడ లక్ష్మినరసింహరావు హైదరాబాద్ లోని తన నివాసం లో మాజి మంత్రిని పరామర్శించి సంతాపం తెలియజేసి నివాళులు అర్పించారు చెల్మెడ లక్ష్మినరసింహరావు తో మండల్ అధ్యక్షులు మల్యాల దేవయ్య మాజి సర్పంచ్ లు గోపు పర్శరాములు భాస్కర్ అశోక్ నాయకులు మాసం సుమన్ శంకరయ్య చంద్రం శంకర్ చంద్రయ్య ప్రభాకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడి మనుమడి మొదటి పుట్టినరోజు వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు మనుమడు పండ్ల రుద్రాంజ్ రాజ్ మొదటి సంవత్సరం పుట్టిన రోజు సందర్భంగా పండ్ల రాజు గెస్టు హౌస్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నయీమ్ భాయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి, ప్రతిభ రమేష్, మాజీ కౌన్సిలర్స్ కోయల్ కార్ కన్నయ్య, అంజాద్, రాజు, డాక్టర్ వెంకట్ జమున రాథోడ్, డాక్టర్ పుట్ట మల్లికార్జున్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరజ్ ఉద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాం సత్యం, సందీప్, గాజి,పంచముఖి హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ల దానోజు బొట్టు శ్రీనివాస్ చారి, పున్న రాజేశ్వర్, లక్కపత్ని గంగాధర్, గుడ్ల శ్రీనివాస్, పోసానిపేట మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, వైస్ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి, నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# పుణ్యక్షేత్రాలు,స్నాన ఘట్టాల వద్ద భద్రతా చర్యలు పటిష్ఠం

## అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

కార్తీక మాసం సందర్భంగా భక్తులు జిల్లా పరిధిలోని సముద్రతీరప్రాంతాలు, నదులు, శివాలయాలకు అధిక సంఖ్యలో తరలి వస్తారని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆదేశాల మేరకు సమగ్ర భద్రతా చర్యలు చేపట్టబడ్డాయి.సముద్రతీర ప్రాంతాలు ప్రధాన నదీ తీరాల్లో పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల రక్షణ కోసం గజ ఈతగాళ్ళు నియామించారు.మహిళా భక్తుల భద్రత కోసం ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించారు. వినోదప్రదేశాలు, వనభోజన ప్రదేశాలు, పిక్నిక్ స్పాట్లలో పెట్రోలింగ్ ను పెంచారు. శివాలయాల వద్ద ఎటువంటి దొంగతనాలు, పిక్‌పాకెటింగ్, ఈవ్ టీజింగ్ జరగకుండా నిఘా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ “జిల్లా పోలీసు శాఖ భక్తులు సురక్షితంగా, ప్రశాంతంగా కార్తీక మాసం ఆచరించేందుకు కావలసిన అన్ని చర్యలు చేపట్టింది. భక్తులు పోలీసు శాఖ సూచనలను పాటించడం ద్వారా తమ భద్రతను కూడా నిర్ధారించుకోవాలని కోరుతున్నాము. ఎటువంటి నిబంధనల ఉల్లంఘన, ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము,” అని తెలిపారు.అలాగే కార్తీక మాసంలో సోమవారాలు మరియు ముఖ్య పర్వదినాల్లో శివాలయాల వద్ద భారీగా భక్తులు చేరుతారని దృష్టిలో ఉంచుకుని ప్రధాన శివాలయాల వద్ద అదనపు సిబ్బందినీ నియమించినట్లు తెలిపారుట్రాఫిక్ నియంత్రణ చర్యలు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించడమే కాకుండా.పిక్నిక్, వనభోజన ప్రాంతాల్లో యువత మధ్య గొడవలు, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ వంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపడు తున్నట్లు తెలిపారు.భక్తులు భద్రతా చర్య లను గౌరవించి, పోలీసులతో సహకరిం చాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు.



# తుఫాన్ బాధితులకు ఆర్ధిక సాయం అందజేత

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : తుఫాన్ ప్రభావంతో పునరాస కేంద్రంలో ఆశ్రయం పొందిన బాధితులకు ఎమ్మెల్యేముప్పిడి వెంకటేశ్వరరావు ఆదివారం ప్రభుత్వం నుండి అందిన ఆర్థిక సాయాన్ని అందజేశారు ఒక్కొక్క కుటుంబానికి రు 3 వేలు, ఒక్కో వ్యక్తికి రు 1000 చొప్పున పంపిణీ చేశారు. కొవ్వూరు మండలం మద్దూరు లంకలో 15 కొవ్వూరు పట్టణంలో బ్రిడ్జిపేట లో 37 కుటుంబాలకు మొత్తం రు. 1.17 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా ముంపుకు గురయ్యే వారిని గుర్తించి వారిని పునరావస కేంద్రంలో పెట్టామని వారికి అన్ని వసతులు కల్పించామని తుఫాన్ అనంతరం వారికి నిత్యవసర సరుకులు అందజేశామని ఆదివారం ప్రభుత్వం నుండి విడుదలైన ఆర్థిక సాయం అందజేశామని మత్స్యకారుకలు కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తుఫాను వలన నష్టపోయిన అన్ని వర్గాల వారిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాజీ మున్సిపల్ చైర్ సురపనేని చిన్ని ఎంపీపీ కాకర్ల నారాయణ సీనియర్ తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్ కౌన్సిలర్లు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, బి సత్యనారాయణ ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# పాడి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి మాజీ ముఖ్యమంత్రి జగన్ ను పెరు పలకటానికే ఆసహ్యం వేస్తుందని, ఆయన అబద్దాల కోరు అని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించటం తగదని ఆయన పేరు చెబితే మీకు ప్రభుత్వానికి భయం వేస్తుందని తాళ్లపూడి ఎంపీపీ పోసిరాజు విమర్శించారు. 2024 ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు పూర్తి గా నెరవేర్చలేని పరిస్థితి ఉందని చెప్పిన దాని కంటే ఎక్కువ సంక్షేమాన్ని చేసి చూపిన వ్యక్తి జగన్ అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు మెచ్చిన నాయకుడు జగన్ అని అన్నారు.పథకాలు మాటలా ఉన్నప్పటికి, సాక్షాత్తు శాసన మండలి చైర్మన్ ముందు హామీ ఇచ్చిన పెద్దెవం పాడి గేదెల భాదితులకు నష్టపరిహారం ఇవ్వలేదని ఆయన గుర్తు చేశారు.



# మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు ఆర్ధిక సహాయం పంపిణీ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

చాగల్లు మొంథా తుఫాను వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ప్రత్యేక ఆర్థిక సహాయంగా పంపిణీ చేసామని కూటమి నాయకులు తెలిపారు. చాగల్లు మండలంలో తుఫాను నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రంలో ఉన్న బాధితులకు ఒక్క ఫ్యామిలీకి రు 3 వేలు ఒక్కొక్క వ్యక్తికి రు 1000 చొప్పున 19 కుటుంబాలకు రు 50 వేలు ఆదివారం చాగల్లు గ్రామంలో కూటమి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు ఎమ్మార్వో మేరీకం కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా చౌటుపల్లి సాంబశివరావు పుట్టినరోజు వేడుకలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మండలంఐ. పంగిడి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు చౌటుపల్లి సాంబశివరావు ( శివ ) జన్మదిన వేడుకలు శివ యూత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయ పుట్టినరోజు వేడుకలకు కొవ్వూరు నియోజవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై సాంబశివరావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో కూటమి నాయకులు తన స్వగృహమునకు వచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. అనంతరం ఐ. పంగిడి గ్రామంలో హాస్పిటల్ దగ్గర మొక్కలు నాటడం , అనాధాశ్రమంలో భోజనాలు పెట్టడం ఐ. పంగిడి గ్రామంలో హై స్కూల్ దగ్గర, రజకుల వీధిలో, కొత్తపేటలో, జాంపేటలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం జరిగాయి.. ఈ కార్యక్రమాలలో శివ యూత్ పాల్గొన్నారు.



# ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం...

# సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్

శ్రీహరికోట నుంచి విజయవంతంగా
దూసుకెళ్లిన %ూాఎవీ3-వీ%5 రాకెట్
భారత నావికాదళానికి చెందిన
-03 ఉపగ్రహ ప్రయోగం సక్సెస్
దేశంలోనే అత్యంత బరువైన
కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
సుమారు 4,400 కిలోల బరువున్న ఈ
ఉపగ్రహం నేవీ కమ్యూనికేషన్, సముద్ర
నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని
కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో

నీలగిరి వార్త ప్రతినిధి

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారత నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం -03ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బాహుబలి రాకెట్ 5 ద్వారా ఈ ఉపగ్ర హాన్ని నింగిలోకి పంపారు.నిర్ణీత సమయానికి నింగిలోకి దూసుకెళ్లిన 5 రాకెట్,03 ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం రాకెట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయిందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ ప్రయోగం సంపూర్ణ విజయం సాధించిందని, ఇంజెక్షన్ ప్రక్రియ కచ్చితంగా జరిగిందని వారు తెలిపారు. 03 ఉపగ్రహం, భారత నావికాదళానికి ఇప్పటివరకు ఉన్నవాటిలో అత్యంత ఆధునికమైనది. ఇది నేవీ యొక్క అంతరిక్ష ఆధారిత కమ్యూనికేషన్ వ్యవస్థను, సముద్ర జలాలపై నిఘా సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేయనుంది. నావికాదళం కార్యాచరణ




అవసరాలకు తగినట్లుగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అనేక అత్యాధునిక భాగాలను ఇందులో అమర్చారు.సుమారు 4,400 కిలోల బరువున్న ఈ శాటిలైట్, భారతదేశం ప్రయోగించిన కమ్యూనికేషన్ ఉపగ్రహాలలో అత్యంత బరువైనది కావడం విశేషం. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో దేశ రక్షణ వ్యవస్థలో మరో కీలక ముందడుగు పడినట్లయింది.

# నిరుపేదల పాలిట వరం సీఎం సహాయనిధి ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజల కు మేలు చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మద్దూరు, దొమ్మేరు, నందమూరు, కాపవరం, ఆరికిరేవుల, కొవ్వూరు పట్టణానికి కి చెందిన 7 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజురు కాబడిన రూ. 2,67,608/- ల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా అమలు కానీ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకున్న పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, ఎంపీపీ కాకర్ల నారాయణ సీనియర్ తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్ అరికరేవుల సొసైటీ చైర్మన్ చావ శ్రీనివాస్ బిజెపి కొవ్వూరు రూరల్ అధ్యక్షురాలు దేగల సునీత కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి

# దూసుకెళ్లిన ఎల్వీఎమ్-3 రాకెట్

శ్రీహరికోట నుంచి
విజయవంతంగా నింగిలోకి
దూసుకెళ్లిన రాకెట్‌దేశంలోనే
అత్యంత బరువైన కమ్యూనికేషన్
ఉపగ్రహం ప్రయోగం సక్సెస్
సుమారు 4400 కిలోల బరువున్న
ఉపగ్రహాన్ని మోసుకెళ్లిన వీ3
చంద్రయాన్-3 ప్రయోగించిన
రాకెట్ తోనే ఈ ప్రయోగం
చేపట్టడం విశేషం
భారత్, సముద్ర ప్రాంతాలకు
కమ్యూనికేషన్ సేవలు
అందించనున్న 03

నీలగిరి వార్త ప్రతినిధి

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఖాతాలో మరో అద్భుత విజయం చేరింది. ఇస్రో ప్రయోగించిన అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం -03ను మోసు కెళ్లిన 5 రాకెట్ విజయవంతంగా నింగి లోకి దూసుకెళ్లింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి నేడు (నవంబర్ 2) ఈ ప్రయోగం సజావుగా జరిగింది. చారిత్రాత్మక చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతం చేసిన 3 రాకెట్ సిరీస్‌లోనే ఈ ప్రయోగం చేపట్టడం విశేషం.-03 ఉపగ్రహం బరువు సుమారు 4400 కిలోలు. భారత భూభాగం నుంచి జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రయోగించిన అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం ఇదే కావడం గమనార్హం. ఈ మల్టీ-బ్యాండ్ కమ్యూనికేషన్ ఉపగ్రహం ద్వారా భారతదేశంతో పాటు విస్తారమైన సముద్ర ప్రాంతాలలో కమ్యూనికేషన్ సేవలను మరింత మెరుగుపరచనున్నారు.




ఈ ప్రయోగం దేశీయ టెలికమ్యూనికేషన్, బ్రాడ్‌కాస్టింగ్ రంగాలకు గొప్ప ఊతాన్ని ఇవ్వనుంది.ఈ ప్రయోగానికి ఇస్రో శాస్త్రవేత్తలు పక్కా ప్రణాళికతో సిద్ధమయ్యారు. రాకెట్, ఉపగ్రహం అనుసంధాన ప్రక్రియను పూర్తి చేసి, అక్టోబర్ 26నే దానిని ప్రయోగ వేదికపైకి తరలించారు. ప్రయోగానికి ముందు అన్ని దశల పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి, నిర్దేశిత సమయంలో రాకెట్‌ను నింగిలోకి పంపారు. చంద్రయాన్-3 తర్వాత రాకెట్ మరోసారి తన సత్తాను నిరూపించుకోవడంతో ఇస్రో శాస్త్రవేత్తలపై ప్రశంసల వర్షం కురుస్తోంది.



# మహిళల ప్రపంచకప్ ఫైనల్: ఏపీలో క్రికెట్ మేనియా...

## లోకేశ్ పిలుపుతో నియోజకవర్గాల్లో స్క్రీన్స్ ఏర్పాటు

మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్స్‌లో భారత్, దక్షిణాఫ్రికా ఢీ ఏపీ వ్యాప్తంగా క్రికెట్ ఫీవర్, నియోజకవర్గాల్లో బిగ్ స్క్రీన్లు దేశంలోనే తొలిసారిగా విజయవాడలో మహిళా క్రికెట్ ఫ్యాన్ పార్క్ ఏర్పాటు ఆంధ్రా అమ్మాయి శ్రీ చరణి ఆడుతున్న నేపథ్యంలో పెరిగిన ఉత్సాహం టీమిండియా గెలుపు కోసం తిరుమల శ్రీవారికి ప్రత్యేక పూజలు ప్రజాప్రతినిధుల చొరవతో ఊరూరా క్రికెట్ మ్యాచ్ వీక్షణకు ఏర్పాట్లు ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ 2025 ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా క్రికెట్ ఫీవర్‌తో ఊగిపోతోంది. భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న టైటిల్ పోరును వీక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అభిమానుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. మంత్రి నారా లోకేశ్ పిలుపు మేరకు ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయడంతో పల్లె నుంచి పట్నం దాకా సందడి వాతావరణం నెలకొంది..దేశంలోనే తొలిసారిగా విజయవాడలో ఫ్యాన్ పార్క్‌ఈ ఉత్సాహాన్ని మరో స్థాయికి తీసుకెళుతూ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) విజయవాడలో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళా క్రికెట్ మ్యాచ్ కోసం ఇందిరాగాంధీ స్టేడియంలో ప్రత్యేకంగా 'ఫ్యాన్ పార్క్'ను ఏర్పాటు చేసింది. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్‌పై మ్యాచ్ చూసేందుకు నగరవాసులు, క్రికెట్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు, టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ, "భారత జట్టు ఫైనల్‌కు చేరడం గర్వకారణం. అందులోనూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన క్రీడాకారిణి శ్రీ చరణి ఆడటం మాకు రెట్టింపు సంతోషాన్నిస్తోంది.అభిమానులంతా ఇక్కడికి వచ్చి టీమిండియాకు మద్దతు తెలపాలి" అని కోరారు.తిరుమలలో ప్రత్యేక పూజలుమరోవైపు, భారత జట్టు ప్రపంచకప్ గెలవాలని ఆకాంక్షిస్తూ తిరుమలలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. "ఈరోజు ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. టీమిండియా మంచి స్కోరు చేసి, వికెట్లు తీసి, దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించాలని శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించాం" అని తెలిపారు.



## మూడో టీ20లో భారత్ ఘన విజయం.. ఆసీస్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపు!

187 పరుగుల భారీ లక్ష్యాన్ని 18.3 ఓవర్లలోనే ఛేదించిన భారత్ 23 బంతుల్లో 49 పరుగులు చేసిన వాషింగ్టన్ సుందర్ 5 వికెట్ల తేడాతో గెలిచి సత్తా చాటిన టీమిండియా సిరీస్ 1-1తో సమం ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా అద్భుత విజయం సాధించింది. ఆసక్తికరంగా సాగిన ఈ పోరులో భారత్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. 187 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వాషింగ్టన్ సుందర్ (23 బంతుల్లో 49 నాటౌట్) చెలరేగగా, జితేష్ శర్మ (13 బంతుల్లో 22 నాటౌట్) అతనికి చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి మెరుపులతో భారత్ మరో 9 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది.హెూబర్ట్‌లోని బెల్లెరైవ్ ఓవల్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. ఆరంభంలో వికెట్లు కోల్పోయి తడబడిన ఆసీస్‌ను టిమ్ డేవిడ్ (38 బంతుల్లో 74), మార్కస్ స్టోయినిస్ (39 బంతుల్లో 64) ఆదుకున్నారు. వీరిద్దరూ అద్భుతమైన హాఫ్ సెంచరీలతో జట్టుకు భారీ స్కోరు అందించారు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ 3 వికెట్లతో రాణించగా, వరుణ్ చక్రవర్తి రెండు వికెట్లు పడగొట్టాడు.అనంతరం 187 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు మంచి ఆరంభం లభించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (25), శుభ్‌మన్ గిల్ (15) వేగంగా ఆడారు. ఆ తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (24), తిలక్ వర్మ (29), అక్షర్ పటేల్ (17) తమ వంతు సహకారం అందించారు. కీలక సమయంలో వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ ఆరో వికెట్‌కు అజేయంగా 43 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టును విజయ తీరాలకు చేర్చారు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్ మూడు వికెట్లు తీసినప్పటికీ, మిగతా బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకోవడంతో ఆ జట్టుకు ఓటమి తప్పలేదు.ఈ విజయంతో ఐదు మ్యాచ్ ల సిరీస్ ను భారత్ 1-1తో సమం చేసింది. ఇరు జట్ల మధ్య నాలుగో వన్డే నవంబరు 6న గోల్డ్ కోస్ట్ లో జరగనుంది.



## మూడో టీ20: చెలరేగిన టిమ్ డేవిడ్, స్టొయినిస్... టీమిండియా టార్గెట్ 187 రన్స్

మూడో టీ20లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 6 వికెట్లకు186 పరుగులుటిమ్ డేవిడ్ (74), మార్కస్ స్టోయినిస్ (64) మెరుపు అర్ధ సెంచరీలుభారత బౌలర్లలో మూడు వికెట్లతో రాణించిన అర్ష్‌దీప్ సింగ్ ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా ముందు 187 పరుగుల భారీ లక్ష్యం నిలిచింది. హెూబార్ట్‌లోని బెల్లెరివ్ ఓవల్ మైదానంలో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్, ఆరంభంలో అదరగొట్టినా ఆ తర్వాత తేలిపోయింది. ఆస్ట్రేలియా బ్యాటర్లు టిమ్ డేవిడ్ (74), మార్కస్ స్టొయినిస్ (64) అద్భుతమైన అర్ధ సెంచరీలతో చెలరేగడంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో ట్రావిస్ హెడ్ (6), జోష్ ఇంగ్లిస్ (1), కెప్టెన్ మిచెల్ మార్ష్ (11) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఒకే ఓవర్లో మిచెల్ మార్ష్, మిచెల్ ఓవెన్ (0) వికెట్లను తీసిన వరుణ్ చక్రవర్తి ఆసీస్‌ను గట్టి దెబ్బ కొట్టాడు. దీంతో ఆస్ట్రేలియా 73 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.ఈ క్లిష్ట దశలో టిమ్ డేవిడ్, మార్కస్ స్టొయినిస్ ఇన్నింగ్స్‌ను పూర్తిగా మార్చేశారు. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగిన ఈ జోడీ, బౌండరీల వర్షం కురిపించింది. టిమ్ డేవిడ్ కేవలం 38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లతో 74 పరుగులు చేయగా, స్టోయినిస్ 39 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 64 పరుగులు సాధించాడు. వీరిద్దరి మెరుపు ఇన్నింగ్స్‌తో ఆసీస్ స్కోరు పరుగులు పెట్టింది. చివర్లో మాథ్యూ షార్ట్ 15 బంతుల్లో 26 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 35 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. వరుణ్ చక్రవర్తి 2 వికెట్లు తీశాడు.



## సెంచరీ భాగస్వామ్యంతో అదరగొట్టిన ఓపెనర్లు... భారీ స్కోరు దిశగా భారత్ అమ్మాయిలు

మహిళల ప్రపంచకప్ 2025 ఫైనల్లో భారత్, దక్షిణాఫ్రికా ఢీటాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా భారత్‌కు అదిరిపోయే శుభారంభంమెరుపు అర్ధశతకంతో అదరగొట్టిన షఫాలీ వర్మ తొలి వికెట్‌కు 104 పరుగుల భారీ భాగస్వామ్యం 45 పరుగులు చేసి స్మృతి మంధన ఔట్ ఐసీసీ మహిళల ప్రపంచకప్ 2025 ఫైనల్ పోరులో భారత జట్టు పటిష్ట స్థితిలో నిలిచింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తుది సమరంలో టీమిండియా భారీ స్కోరు దిశగా సాగుతోంది. ఓపెనర్ షఫాలీ వర్మ (79లి) మెరుపు అర్ధశతకంతో చెలరేగగా, మరో ఓపెనర్ స్మృతి మంధన (45) కీలక ఇన్నింగ్స్ ఆడింది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన భారత ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధన జట్టుకు అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చారు. దక్షిణాఫ్రికా బౌలర్లపై ఆధిపత్యం చెలాయిస్తూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 104 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి పటిష్ట పునాది వేశారు.అర్ధశతకానికి చేరువైన స్మృతి మంధన 58 బంతుల్లో 8 ఫోర్లతో 45 పరుగులు చేసి క్లో ట్రయాన్ బౌలింగ్‌లో కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగింది. అనంతరం క్రీజ్‌లోకి వచ్చిన జెమీమా రోడ్రిగ్స్‌తో కలిసి షఫాలీ తన జోరును కొనసాగించింది. దూకుడుగా ఆడుతూ 70 బంతుల్లోనే 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 79 పరుగులు చేసి క్రీజ్‌లో ఉంది.తాజా సమాచారం అందేసరికి భారత జట్టు 25.2 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 152 పరుగులు చేసింది.